



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక : 292 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 28 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 292 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 28 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur








# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 292 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 28 జూన్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 292 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 28 JUNE 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే

## ఏఐ హ్యాకథాన్ లో సీఎం చంద్రబాబు

- గుంటూరులో ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025
- హాజరైన సీఎం చంద్రబాబు
- టెక్నాలజీ వినియోగంపై ఆసక్తికర ప్రసంగం



టెక్నాలజీ సాయంతో ఆంధ్రప్రదేశ్ ని నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసులకు పిలుపినిచ్చారు. టెక్నాలజీతో దర్యాప్తు ఎలా చేయాలో వివేకా హత్య కేసే ఉదాహరణ అని చంద్రబాబు చెప్పారు. గుంటూరు ఆర్వీఆర్ అండ్ జేసీ కాలేజీలో నిర్వహించిన ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. నేరాల కట్టడికి, వేగవంతమైన దర్యాప్తునకు పోలీస్ విభాగం టెక్నాలజీని వినియోగించుకునే అంశంపై ఈ హ్యాకథాన్ ఏర్పాటు చేసింది. ఏపీ పోలీస్ విభాగం, అమెరికాకు చెందిన 4 సైట్ ఏఐ సంస్థలు ఈ హ్యాకథాన్ నిర్వహించాయి. ఈ హ్యాకథాన్ లో 160కు పైగా టీములు పాల్గొన్నాయి. ఈ టీములతో సీఎం చంద్రబాబు కొద్ది సేపు ముచ్చటించారు. పోలీస్ విభాగంలో టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఎలాంటి సేవలు అందించవచ్చు... పనితీరును ఏ విధంగా మెరుగుపరుచుకోవచ్చనే అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు.

**వివేకా హత్య కేసు... గూగుల్ టేకవుట్**

హ్యాకథాన్ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రసంగించారు. "రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది. శాంతి భద్రతలు కంట్రోల్లో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు కూడా శాంతి భద్రతలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చానని స్పష్టం చేశారు. దీనికి పోలీస్ శాఖ సమర్ధవంతంగా పని చేయాలి. గతంలో మాదిరి కాకుండా పోలీసుల పనితీరు మారాలి. సహజంగా పోలీసులు పాత పద్దతులను అవలంభిస్తారు. కానీ ఏపీ పోలీసులు టెక్నాలజీ అవసరాన్ని గుర్తించి ఈ రకమైన హ్యాకథాన్ ఏర్పాటు చేయడం సంతోషం. పోలీసులు తమ దర్యాప్తులో టెక్నాలజీని విరివిగా వినియోగించాలి. వివేకా హత్య కేసులో నాపై ఆరోపణలు చేశారు. నారాసుర రక్త చరిత్ర అంటూ విమర్శించారు. కానీ సీబీఐ తన దర్యాప్తులో గూగుల్ టేకవుట్ వంటి సాంకేతిక విధానాలను వినియోగించడం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికీ వాళ్లు మారలేదు. మాజీ సీఎం అయ్యుండి తెనాలిలో రౌడీ షీటర్లకు సంఘీభావం తెలిపారు. ఇటీవల పల్నాడు జిల్లాలో పర్యటనలో ఏం జరిగిందో అందరూ చూశారు. తప్పులు చేసి బుకాయిస్తున్నారు. ఇలాంటి బుకాయింపులను తిప్పికొట్టాలంటే టెక్నాలజీని ఉపయోగించక తప్పదు" అని సీఎం స్పష్టం చేశారు.

**తాటతీస్తాం!**

ప్రభుత్వంలో టెక్నాలజీని వినియోగిస్తున్నామని.. పోలీస్ విభాగం కూడా సాంకేతిక అందిపుచ్చుకుంటోందని.. దానికి ఈ హ్యాకథాన్ నిర్వహణే నిదర్శనమన్నారు. "వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టెక్నాలజీ ద్వారా సేవలు అందించడమే కాదు... పాలనలో

వివరాలు 7లో..

## తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక



- రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పణ
- దర్యాప్తు పురోగతి, నిందితుల పిటిషన్ల వివరాలు వెల్లడి
- విచారణకు నిందితులు ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపణ
- సాక్షులను బెదిరిస్తున్నారని నివేదికలో పేర్కొన్న సిట్

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ తన విచారణ నివేదికను సర్వోన్నత

వివరాలు 7లో..

## చంద్రబాబు... తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం

- ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసలు కురిపించిన యోగా గురు బాబా రామ్‌దేవ్
- దేశంలో చంద్రబాబు వంటి దార్శనిక నేత లేరని వ్యాఖ్య
- ఏపీ టూరిజం అభివృద్ధికి రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు ఖరారు
- హార్సిలీ హిల్స్‌లో ప్రపంచస్థాయి వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయనున్న పతంజలి
- దిండిలో డెస్టినేషన్ వెడ్డింగ్ ప్రాజెక్టుపై ఆసక్తి చూపిన బాబా రామ్‌దేవ్
- టూరిజం క్యారవాన్‌లను జెండా ఊపి ప్రారంభించిన సీఎం చంద్రబాబు



ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, దేశంలో ఆయనతో పోల్చదగిన ప్రజాహిత నాయకుడు మరొకరు లేరని ప్రముఖ యోగా గురు బాబా రామ్‌దేవ్ కొనియాడారు. విజయవాడలో జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన, చంద్రబాబు నాయకత్వ పటిమపై ప్రశంసల జల్లు కురిపించారు. తెలుగు ప్రజల కోసం దేవుడు పంపిన వరంగా చంద్రబాబును అభివర్ణించారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులకు వేదికగా నిలిచింది.

వివరాలు 7లో..

## ఏపీఎన్ఆర్‌టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వేమూరు రవికుమార్

- ప్రవాసాంధ్రుల అభ్యున్నతే ప్రధాన లక్ష్యమన్న రవికుమార్
- రాష్ట్ర అభివృద్ధిలో ఎన్నారైలను భాగస్వాములను చేస్తామని వెల్లడి
- విదేశాల్లోని తెలుగు విద్యార్థులకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి
- అమరావతిలో ఎన్నారై ఐకానిక్ టవర్ రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల మార్గనిర్దేశంలో పనిచేస్తానని స్పష్టీకరణ



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు, ఏపీ నాన్-రెసిడెంట్ తెలుగు (ఏపీఎన్ఆర్‌టీ) సొసైటీ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ వేమూరు రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లిలోని సంస్థ కార్యాలయంలో వేదమంత్రోచ్ఛారణల

వివరాలు 7లో..

## ఏపీ విద్యాశాఖ కమిషనర్ పై హైకోర్టు ఆగ్రహం

- ఎయిడెడ్ స్కూళ్లలో నియామకాలపై హైకోర్టులో విచారణ
- కోర్టు ఆదేశాలు పాటించలేదని విద్యాశాఖపై పిటిషన్ దాఖలు
- దీనిని కోర్టు ధిక్కరణగా పరిగణించిన న్యాయస్థానం




ఆంధ్రప్రదేశ్‌లో ఎయిడెడ్ విద్యాసంస్థల్లో నియామకాల జాప్యంపై దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. గతంలో తాము ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో విఫలమయ్యారంటూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది.

వివరాలు 7లో..

## లెబనాన్ లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు

- ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులు
- హెజ్‌బొల్లా భూగర్భ స్థావరాలే లక్ష్యంగా దాడి
- బంకర్ బస్టర్ బాంబులతో విరుచుకుపడ్డ సైన్యం
- భారీగా దెబ్బతిన్న భవనాలు, పలువురికి గాయాలు



ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇజ్రాయెల్ తన దృష్టిని లెబనాన్ వైపు సారించింది. శుక్రవారం లెబనాన్‌లోని హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థకు చెందిన భూగర్భ స్థావరాలపై అత్యంత శక్తిమంతమైన 'బంకర్ బస్టర్' బాంబులతో విరుచుకుపడినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఈ చర్యతో ప్రాంతీయంగా

వివరాలు 7లో..

## ఇరాన్ పై దాడులను హిరోషిమా అణు దాడులతో పోల్చిన ట్రంప్... జపాన్ తీవ్ర ఆగ్రహం

- ట్రంప్ వ్యాఖ్యలతో తీవ్ర దుమారం
- భగ్గుమన్న హిరోషిమా, నాగసాకి బాధితులు
- ఇది చాలా విచారకరం అన్న నాగసాకి మేయర్
- ట్రంప్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని హిరోషిమాలో నిరసనలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా తీవ్ర వివాదాన్ని రేపాయి. ఇరాన్‌పై అమెరికా ఇటీవల జరిపిన సైనిక దాడులను, రెండో ప్రపంచ యుద్ధాన్ని ముగించిన హిరోషిమా, నాగసాకి అణుబాంబు దాడులతో పోల్చడంపై జపాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ట్రంప్ వ్యాఖ్యలపై అణుబాంబు దాడి బాధితులు, అధికారులు, ప్రజల నుంచి

వివరాలు 7లో..

## ఊహించని విధంగా గుడివాడలో ప్రత్యక్షమైన కొడాలి నాని



వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి కొడాలి నాని గత ఎన్నికల తర్వాత సుదీర్ఘ విరామం అనంతరం తొలిసారిగా గుడివాడలో ప్రజల మధ్యకు వచ్చారు. ఓ దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం ఆయన శుక్రవారం గుడివాడ కోర్టుకు హాజరయ్యారు. చాలా కాలంగా రాజకీయాలకు, బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న నాని, ఒక్కసారిగా కోర్టు ప్రాంగణంలో కనిపించడంతో వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. వివరాల్లోకి వెళితే, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుకు చెందిన వస్త్ర దుకాణంపై

వివరాలు 7లో..

- చాలా కాలం తర్వాత గుడివాడకు వచ్చిన కొడాలి నాని
- దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం గుడివాడ కోర్టుకు వచ్చిన కొడాలి
- నాని రాకతో కోర్టు ప్రాంగణానికి భారీగా చేరుకున్న వైసీపీ శ్రేణులు

## రేపు నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక



వివరాలు 7లో..

- పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్న కేంద్ర మంత్రి
- 29న మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానాశ్రయానికి రాక
- అక్కడి నుంచి నేరుగా నిజామాబాద్ పర్యటనకు పయనం
- అమిత్ షా పర్యటన కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్న బీజేపీ శ్రేణులు

## జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు.. పోలీసులకు హైకోర్టు ఆదేశం

- సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌కు తాత్కాలిక ఊరట
- నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దన్న న్యాయస్థానం
- ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఏపీ హైకోర్టు
- జగన్‌తో పాటు ఇతరులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై విచారణ
- కేసు తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా

పల్నాడు జిల్లా రెంటపాళ్ల గ్రామంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన క్వాష్ పిటిషన్లపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా వేసింది. పల్నాడు

వివరాలు 7లో..



## వేరుశనగ, కంది సాగు చేస్తున్న రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వండి

**వ్యవసాయ శాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం - బీర, మొక్కజొన్న పంటల సాగును పరిశీలించిన ఎమ్మెల్యే**



**అనంతపురం పెన్ పవర్ జూన్ 27 :** ఖరీఫ్ సీజన్ లో వేరుశనగ, కంది పంటలు సాగు చేస్తున్న రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఇవాళ రామగిరి మండలం వెంకటాపురం సమీపంలోని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో కంది పంట సాగును ఆమె ప్రారంభించారు. ఉదయం నుంచి తన వ్యవసాయ క్షేత్రంలో గడిపారు. వేరుశనగతో పాటు కంది పంట సాగు చేయడం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో.... రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ పంటలు సాగును పరిశీలించాలన్నారు. ఎప్పటికప్పుడు ఏ పంటలు, ఏ విధంగా సాగు చేసుకోవాలన్నది రైతులకు తెలియజేయాలన్నారు. వర్షాలు వస్తున్న సమయం, నేల తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని ఎప్పుడు వితనం వేయాలి.. ఏ రకమైన ఎరువులు వాడాలి వంటి తరువాయి 4లో..

# పెన్ పవర్

**వై.ఎస్.ఆర్. కడప**
**అన్నమయ్య జిల్లా**

## జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి గురించి జీఎఫ్ఎస్టీ టూరిజం కాంక్లేవ్‌లో వివరించిన జేసీ శుభం బన్సల్



**తిరుపతి, పెన్ పవర్ జూన్ 27 :** శుక్రవారం ఉదయం విజయవాడ లోని మురళి ఫార్చ్యూన్ హోటల్ నందు జరిగిన జీఎఫ్ఎస్టీ టూరిజం కాంక్లేవ్‌లో తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ పాల్గొని తిరుపతి జిల్లా పర్యాటక రంగం గురించి పి .పి. టి ద్వారా వివరిస్తూ.. గతేడాది తిరుపతి కి టూరిజంలో భాగంగా సుమారుగా 4 కోట్ల మంది విచ్చేయగా అందులో సుమారు 2.6 కోట్ల మంది తిరుమల దర్శనం చేసుకున్నారని తెలిపారు.

సెంటిమెంట్ ఎనాలిసిస్ వ్యవస్థ ద్వారా పర్యాటకులు ఎక్కువగా సందర్శిస్తున్న ప్రదేశాలు, వారికి నచ్చిన విషయాలు, అలాగే అభివృద్ధి చేయాల్సిన అంశాలను గుర్తించామని అన్నారు. ఈ విశ్లేషణ ఆధారంగా పర్యాటక అనుభవాన్ని మరింత మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటున్నామనీ అన్నారు. అంతేకాకుండా పర్యాటక రంగంలో తిరుపతి జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ముందంజలో ఉందని మరింత అభివృద్ధి చెందుటకు తగినన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పర్యాటకులకు అధిక ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో పర్యాటక రంగాన్ని రాష్ట్రంలోనే కాకుండా దేశం లోనే ముందంజలో నిలిపేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. అదనంగా, WhatsApp ఆధారిత సూచనలు, వర్చువల్ తరువాయి 4లో..





## నేషనల్ ఎంఎస్ఎంఈ ఇంపాక్ట్ అవార్డ్స్-2025లో

# ఆంధ్రప్రదేశ్‌కు రజత పతకం ప్రధానం

**రాష్ట్ర ఎం.ఎస్.ఎంఈ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ సిఈఓ ఎం.విశ్వ**




**తిరుపతి, పెన్ పవర్ జూన్ 27 :** దేశవ్యాప్తంగా లక్షకుపైగా MSMEలు నిర్వహించిన సర్వే ప్రచారం మరియు ప్రభుత్వం మరియు పరిశ్రమలకు చెందిన ప్రముఖ నాయకులతో కూడిన జ్యూరీ నిర్వహించిన కఠినమైన దశల ఆధారిత మూల్యాంకన ప్రక్రియ ద్వారా నామినీలను షార్ట్‌లిస్ట్ చేయగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రజత పతకం లభించిందని రాష్ట్ర ఎం.ఎస్.ఎంఈ డెవలప్మెంట్ కార్పోరేషన్ సి.ఈ.ఓ. ఎం.విశ్వ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పతకాన్ని నేషనల్ ఎంఎస్ఎం ఈ ఇంపాక్ట్ అవార్డ్స్-2025లో భాగంగా ఎంఎస్ఎం ఈ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ తరపున రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ అభిషిక్త కిషోర్ ఐ.ఎ.ఎస్.అవార్డును స్వీకరించారన్నారు. ఈ కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం న్యూఢిల్లీలోని లలిత్ హోటల్‌లో మాజీ కేంద్ర ఎంఎస్ఎంఈ శాఖా మంత్రి, మాజీ రాజస్తాన్ గవర్నర్ కల్రాజ్ మిశ్రా చేతుల మీదుగా పరిశ్రమల శాఖ డైరెక్టర్ అభిషిక్త కిషోర్ ఐ.ఎ.ఎస్. అవార్డును అందుకున్నారన్నారు. ప్రత్యేక MSME విభాగం ఉనికి, రాష్ట్ర MSME విధానాల నాణ్యత మరియు అమలు, MSME సింగిల్ విండో సిస్టమ్ యొక్క కార్యాచరణ సామర్థ్యం, ఉద్యమం నమోదు ప్రవేశం (జనాభాకు సంబంధించి), MSME-కేంద్రీకృత మౌలిక సదుపాయాలు (చదును చేయబడిన కర్మాగారాలు, పారిశ్రామిక ఎస్టేట్‌లు, పరీక్షా ప్రయోగశాలలు), మహిళలు, SC,ST&OBC వ్యవస్థాపకులను చేర్చడానికి విధాన చర్యలు, రాష్ట్రంలో పనిచేస్తున్న MSMEల నుండి ప్రత్యక్ష అభిప్రాయం మరియు సంతృప్తి రేటింగ్‌లు ఆధారంగా రాష్ట్రాలను విస్తృత శ్రేణి వ్యూహాత్మక మరియు కార్యాచరణ ప్రమాణాలను మూల్యాంకనం చేయడం జరిగిందన్నారు.

నేషనల్ ఎంఎస్ఎంఈ ఇంపాక్ట్ అవార్డ్స్-2025 లో మహారాష్ట్ర కు స్వర్ణ పతకం రాగా, ఆంధ్ర ప్రదేశ్ రజత పతకం, ఉత్తర ప్రదేశ్‌కు కాంస్య పతకం దక్కిందని తెలిపారు. ప్రపంచ ఎంఎస్ఎంఈ దినోత్సవం-2025 సందర్భంగా నేషనల్ ఎంఎస్ఎం ఈ ఇంపాక్ట్ అవార్డ్స్-2025లో భాగంగా రాష్ట్రానికి రజత పతకం లభించినందుకు రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తరువాయి 4లో..

## ఈవీఎం గోడౌన్‌లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్





**రేణిగుంట, పెన్ పవర్ జూన్ 27 :** జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24 గంటల నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్.సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్ర పరచబడిన ఈవీఎం గోదామును శుక్రవారం రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్‌లను పరిశీలించారు.

అక్కడి భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాలు, సీలింగ్ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. అనంతరం ఈవీఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవిఎం గోడౌన్ ఇంఛార్జి మరియు ఎస్డిసి సుధారాణి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ప్రసాద్, రేణిగుంట తహశీల్దార్ చంద్రశేఖర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పిరేషనల్ బ్లాక్ల అభివృద్ధికి కృషి చేయాలి

**- నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్.సుబ్రమణ్యం**



**కర్నూలు, పెన్ పవర్ జూన్ 27 :** జిల్లాలలో గుర్తించబడిన ఆస్పిరేషనల్ బ్లాక్‌ల అభివృద్ధి కృషి చేయాలి అని నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఢిల్లీ నీతి ఆయోగ్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ను నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యం నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఈ.వో మాట్లాడుతూ... దేశంలో గుర్తించిన 329 జిల్లాలలోని 500 ఆస్పిరేషనల్ బ్లాక్ లను జిల్లా కలెక్టర్లు అభివృద్ధి చేయాలని ఆదేశించారు. వ్యవసాయం, విద్య, నీటి సౌకర్యాలు, స్కిల్ డెవలప్మెంట్, పోషకాహారం అందించడం , అంగన్వాడీ కేంద్రాలు మొదలగు వాటిని వెంటనే అభివృద్ధి చేయాలని ఆదేశించారు. గుర్తించబడిన బ్లాక్ లలో అన్ని మౌలిక సౌకర్యాలు సంతృప్తి స్థాయికి వరకు కల్పించే చర్యలు తీసుకోవాలని వాటికి అవసరమైన నిధులు సమకూరుస్తామని తెలియజేశారు. సరికొత్త ఆలోచనలతో అభివృద్ధికి తీసుకునే చర్యల నివేదికలు పంపినట్లయితే వాటిని పరిశీలించి, ఆమోదంచి నిధులు సమకూర్చడం జరుగుతుందని, వీటి ద్వారా బ్లాకులు మరింత అభివృద్ధి చేసి ప్రజలకు మంచి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆస్పిరేషన్ జిల్లాల డెల్టా ర్యాంక్స్‌ను ప్రకటించారు. భవిష్యత్తులో నెలవారి మరియు త్రైమాసిక ర్యాంకులు, అవార్డులు ప్రకటిస్తామని ఇందులో రెండున్నర కోట్ల రూపాయలు, మూడు కోట్ల రూపాయల విలువైన ప్రోత్సాహకాలు ఉంటాయని తెలియజేశారు. జిల్లా కలెక్టర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బ్లాక్‌ల అభివృద్ధికి సంపూర్ణంగా తరువాయి 4లో..



## శ్రీ పద్మావతీ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్.బి.ఏ. పరిశీలన





**తిరుమల పెన్ పవర్ జూన్ 27 :** తిరుమల తిరుపతి దేవస్థానములు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పద్మావతీ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం నేషనల్ బోర్డు అక్రిడిటేషన్ (ఎన్.బి.ఏ) ప్రతినిధులు పరిశీలన నిర్వహించారు. కళాశాలలో ఎన్.బి.ఏ పునరుద్ధరణకు న్యూఢిల్లీ నుండి ఎన్.బి.ఏ నిపుణుల బృందం కళాశాలలో ప్రయోగశాలలు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది వివరాలు, రికార్డులు, తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కళాశాలలో బోధన, ల్యాబ్స్, లైబ్రరీ, బోధన తదితర అంశాలపై విద్యార్థుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించారు. గతంలో శ్రీ పద్మావతీ మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు మూడేళ్ల పాటు ఎన్.బి.ఏ అనుమతి లభించింది. గడవు ముగియనుండడంతో ఎన్.బి.ఏ ప్రతినిధులు పాలిటెక్నిక్ కళాశాలలో ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఈ ఎన్.బి.ఏ ఇన్స్పెక్షన్‌కు సహకరించిన టిటిడి మేనేజ్మెంట్‌కు, టిటిడి విద్యాశాఖాధికారికి, కళాశాల బృందానికి ప్రిన్సిపాల్ డా. ఎం.పద్మావతమ్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## సీజనల్ వ్యాధులపై ప్రత్యేక ప్రణాళికతో ముందస్తు జాగ్రత్తలు



**చిత్తూరు పెన్ పవర్ జూన్ 27 :** చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.టి. సుధారాణి, ప్రోగ్రాం అధికారులతో, స్టేట్ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వీరపాండ్యన్ క్రింది విషయాలపై జూమ్ ద్వారా రివ్యూ చేశారు. రాబోవు సీజన్ వర్షాకాలం కావున సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, గున్యా, మరియు డయేరియల్ వ్యాధులపై ప్రత్యేక ప్రణాళిక తో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ఏలాంటి మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. విపులంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇహెచ్ఆర్ ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ తప్పనిసరిగా ప్రతి ఓపి కేసుకు ఎంటర్ చేయాలన్నారు. తద్వారా వెనకటికి చికిత్స సులభం అవుతుందన్నారు. ఎన్‌సిడి సర్వేనందు డాక్టర్లు ఫాలోఅప్ లు రెగ్యులర్ మానిటర్ చేస్తూ పూర్తి చేయాలన్నారు. ఎన్‌సిడి సర్వేనందు తక్కువగా నమోదు చేస్తున్న వారిపై దృష్టి పెట్టి స్పీడ్ అప్ చేయాలన్నారు. హెచ్ఎమ్ఐఎస్ (హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం) నందు ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆస్పత్రుల డెలివరీలు తప్పక నమోదు చేయాలన్నారు. మాత శిశు మరణాలు రాకుండా ఉండాలంటే గర్భస్థ సమయం నుంచి అందించాల్సిన సేవలు తప్పక ఇస్తూ, హాస్పిటల్ నందు కాన్పులు, బయట కాన్పులు వెంటనే ఎస్‌ఎన్‌సియుకి రిఫర్ చేసి చికిత్స చేయాలి. కాన్పులన్నీ తప్పనిసరిగా పిహెచ్‌సీ, సిహెచ్‌సీ నందు తరువాయి 4లో..

## తోతాపురి మామిడి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం ఆదుకుంటోంది

**- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి, పెన్ పవర్ జూన్ 27 :** జిల్లాలోని తోతాపురి మామిడి రైతులు నష్టపోకుండా అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటోందని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లాలో ప్రస్తుతం 8 మామిడి గుజ్జు పరిశ్రమలు, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 43 మామిడి గుజ్జుపరిశ్రమలు ఉన్నాయని, మామిడి పంటకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు నష్టం రాకూడదని భావించి తోతాపురి రకం మామిడికి ప్రభుత్వం ద్వారా ఒక కిలోకి రూ.4 మద్దతు ధర చెల్లించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం దీనికి సంబంధించి నిబంధనలను జారీ చేయడం జరిగిందని, ఇందులో భాగంగా తోతాపురి మామిడి మద్దతు ధర కిలో 12 రూపాయలు మామిడి గుజ్జు పరిశ్రమలు చెల్లించు ధర కిలోకి రూ.8 మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రోత్సాహక ధర కిలోకి రూ.4లుగా నిర్ణయించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం ప్రకారం జిల్లాలోని 8 గుజ్జు ఫ్యాక్టరీల దగ్గర, మార్కెట్ యార్డ ల దగ్గర మరియు రాంపులు, మండీలు, కలెక్షన్స్ సెంటర్లు దగ్గర రెండు షిఫ్టుల్లో సుమారు 136 మంది అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. అలాగే జూన్ 7న ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, రెవిన్యూ, గ్రామవార్డు సచివాలయ శాఖ సిబ్బందితో వాట్సాప్ గ్రూప్ ని ఏర్పాటు చేసి , జూమ్ మీటింగ్ లు నిర్వహిస్తూ అందరి అధికారులను నిరంతరం పర్యవేక్షించే విధంగా జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేయడం తరువాయి 4లో..

## ఎస్‌హెచ్‌జి మహిళల జీవన విధానంకు సూక్ష్మ ప్రణాళికలు

**ఉన్నతి, స్త్రీనిధి రుణాలు వేగవంతంగా రికవరీ చేయండి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల, పెన్ పవర్ జూన్, 27 :** స్వయం సహాయ సంఘాల మహిళల జీవన ప్రమాణాల మెరుగుదలకు, ఉపాధి కల్పించడానికి వార్షిక సూక్ష్మ ప్రణాళికలను త్వరితగతిన రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిఆర్డిఎ, వెలుగు అంశాలపై డిపిఎంలు, ఎపిఎంలు, సిసిలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికలను పటిష్టంగా రూపొందించి ముందుకు వెళ్లాలని తెలిపారు. పాడి పశువుల పెంపకంపై ఆసక్తి కలిగిన స్వయం సహాయ సంఘాలకు చేయూతను అందజేయాలన్నారు. అదే విధంగా కిచెన్ గార్డెన్స్, కంపోస్ట్ పిట్స్ కు సంబంధించి డ్వామా సిబ్బందితో సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని డిఆర్డిఎ పిడిని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం ఉన్నతి పథకం క్రింద సున్నా వడ్డీతో రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రుణాలు తిరిగి చెల్లింపుపై సంఘాలకు అవగాహన కల్పించి వాటి వసూళ్లపై ఏపిఎంలు దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా జేసీ అధితి సింగ్



**కడప, పెన్ పవర్ జూన్ 27 :** జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణ, అటవీ, పర్యావరణ అభ్యంతరాలు, లీగల్ క్లియరెన్స్ ప్రక్రియలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని జిల్లా జేసీ అధితి సింగ్ సంబందిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పెండెన్సీపై.. శుక్రవారం కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి సంబందిత అధికారులు, ఆయా మండలాల తహశీలర్లతో.. జేసీ అదితి సింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షకు విసి ద్వారా డిఎఫ్ఓ వినీత్ కుమార్, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య సంబందిత రీజియన్ల ఎన్ హెచ్ఏఐ, ఎన్ హెచ్ పీడిలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. దేశంలో రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు బెంగుళూరు-కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకు సంబంధించి జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు, అటవీ శాఖకు చెందిన పలు తరువాయి 4లో..

## నీళ్లకుంటలో మలేరియా నియంత్రణపై ర్యాలీ



**పలమనేరు జూన్ 27 (పెన్ పవర్) :** మున్సిపాలిటీ పరిధిలోని నీళ్లకుంట గ్రామం నందు పలమనేరు సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవాల సందర్భముగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వాతావరణ మార్పుల్లో దోమ గుడ్డు పెట్టే అవకాశం ఎక్కువగా ఉన్నందున వర్షపు నీటిలో మరియు మంచినీటి కుంటలలో దోమ గుడ్డు పెట్టి అవి లార్వా ప్యూపా తర్వాత అడల్ట్ దోమగా మారి ఆరోగ్యవంతమైన ప్రజలను కుట్టడం ద్వారా మలేరియా,డెంగీ, బోధకాలు,చికెన్ గున్యా మొదలగు వ్యాధులు వచ్చే అవకాశము ఉంది కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఇంటి చుట్టు ప్రక్కల పరిశుభ్రతను పాటించి కొబ్బరిచిప్పలు,టైర్లు పనికిరాని వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించి మలేరియా వ్యాధిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పురవీధుల గుండా నినాదాలు చేస్తూ ప్రజలలో అవగాహన కల్పించి,దోమల వలన వచ్చు వ్యాధులపై ప్రజలను చైతన్య పరిచారు. ఇందులో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలు,మరియు 60సంవత్సరాల పైన వృద్దులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు జాగ్రత్త వహించాలని, సాయంత్రము 6 గంటల పైన కిటికీలను మూసివేయాలని, ఇంటి లోపల దోమల నియంత్రణ కాయిన్స్ ఉపయోగించాలని, వీలైతే వేపాకు పొగ వేసుకోవాలని, ప్రతి ఒక్కరూ దోమతెరలు వినియోగించే అలవాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా గ్రామమునందు నీటి విలువలను శుభ్రం చేసుకోవాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది అరుణ,ఆశ భాగ్యమ్మ, పుర ప్రజలు పాల్గొన్నారు.

## పలమనేరులో జరిగే సాహిత్య సభకు అందరూ ఆహ్వానితులే

### - ప్రముఖ కవి పలమనేరు బాలాజీ



**పలమనేరు జూన్ 27, (పెన్ పవర్) :** పలమనేరు లయన్స్ క్లబ్ నందు ఈనెల 29వ తేదీ ఆదివారం ఉదయం పది గంటల నుండే సాహిత్య సభ జరుగుతుందని, ఈ సభకు ప్రతిఒక్కరూ ఆహ్వానితులేనని ప్రముఖ కవి పలమనేరు బాలాజీ కోరారు. చిత్తూరు జిల్లా సీనియర్ కవి,కథకుడు కీ.శే.సి.వేణు గురించి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ మధు రాంతకం నరేంద్రచే స్మారక ఉపన్యాసం, పలమనేరు బాలాజీ రెండు పుస్తకాలు ఏకలవ్య కాలనీ కథా సంపుటి, లోపలేదో కదులుతున్నట్టు కవితా సంపుటి పరిచయ కార్యక్రమం వుంటుందన్నారు. స్వచ్ఛత ప్రచురణలు బెంగళూరు, లయన్స్ క్లబ్ పలమనేరు, పలమనేరు రచయితల సంఘం సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నారని అన్నారు. ప్రముఖ సాహితీవేత్తలు సి.భానుమూర్తిరెడ్డి, ఎన్.వేణుగోపాల్, ఆర్.ఎం.ఉమామహేశ్వరరావు, వి.ప్రతిమ, భూమన్, ఆచార్య కుసుమ కుమారి, సుంకోజి దేవేంద్రాచారి, జొన్నవిత్తుల శ్రీరామ చంద్రమూర్తి, వంగాల సంపత్ రెడ్డి, పల్లిపట్టు నాగరాజు, ఎండపల్లి భారతి, కవిత్రశ్రీ టి.ఎస్.ఏ.కృష్ణమూర్తి, దోర్నాదుల సిద్ధార్థ, యువశ్రీ మురళి, తదితరులు పాల్గొంటార న్నారు. ఇందులో కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల నుండి రచయితలు కవులు పాల్గొనే ఈ సభలో మధ్యాహ్నం సాహితీ వేత్తలతో ఇష్టాగోష్ఠి నిర్వహిస్తున్నారని, సాహితీ మిత్రులు, సాహిత్యాభిమానులు పాల్గొనాలని పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్.మాధవ్,అధ్యక్షులు పలమనేరు బాలాజి, కార్యదర్శి డి.కుమార స్వామి రెడ్డి,లయన్స్ క్లబ్ కార్యవర్గం తరపున జయశంకర్, చంద్రయ్య శెట్టి తెలిపారు.

## ప్రశాంతంగా వార్డు కార్యదర్శుల బదిలీల కౌన్సిలింగ్






**చిత్తూరు జూన్ 27, (పెన్ పవర్) :** ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో వార్డు కార్యదర్శుల బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ శుక్రవారం ప్రశాంతంగా సాగింది. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన వార్డు కార్యదర్శుల బదిలీల ప్రక్రియ నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ పర్యవేక్షించారు. గ్రామ, వార్డు సచివాలయ శాఖ జారీచేసిన ఉత్తర్వులు, బదిలీల మార్గదర్శకాలపై కమిషనర్ అవగాహన కల్పించారు. శుక్రవారం చిత్తూరు ఉమ్మడి జిల్లా పరిధిలో చిత్తూరు, తిరుపతి నగరపాలక సంస్థలు,మదనపల్లి, పుంగనూరు,పలమనేరు, కుప్పం,శ్రీకాళహస్తి, పుత్తూరు,నగరి పురపాలక సంఘాల పరిధిలో ఐదేళ్లు పూర్తి చేసుకున్న బదిలీల కోసం ఆప్షన్ నమోదు చేసిన వార్డు కార్యదర్శులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్ ప్రక్రియకు వార్డు అడ్మిన్ కార్యదర్శులు -153 మంది,వార్డు అమినిటీ కార్యదర్శులు -178, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు -143 మంది చొప్పున మొత్తం 474 మంది హాజరయ్యారు. కౌన్సిలింగ్ కార్యక్రమానికి తిరుపతి అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ రెడ్డి,చిత్తూరు సహాయ కమిషనర్ ఎ ప్రసాద్,పలమనేరు మున్సిపల్ కమీషనర్ రమణా రెడ్డి,ఇతర పురపాలక సంఘాల కమిషనర్లు,అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ

**శ్రీకాళహస్తి :పెన్ పవర్ ప్రతినిధి జూన్ 27 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వృద్ధులకు, వికలాంగులకు జూలై మాసంకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని రేషన్ డీలర్ రఘు తన పరిధిలోని లబ్ధిదారులకు రేషన్ సరుకులను అందజేశారు. గతంలో ఆటో వద్దకు లేదా రేషన్ షాపుల వద్దకు వచ్చి రేషన్ సరుకులు తీసుకునే వాళ్ళమని వృద్ధాప్యం వలన నానా ఇబ్బందులకు గురయ్యే వారమని ఇప్పుడు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేస్తుండడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. నేను ఒక బాధ్యతగా కాకుండా ఒక సేవగా భావిస్తూ సరుకులను అందజేస్తున్నామని డీలర్ రఘు తెలిపారు.

## జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి గురించి

## జీఎఫ్ఎస్టీ టూరిజం కాంక్లేవ్‌లో వివరించిన జేసీ శుభం బన్సల్

**(3వ పేజీ తరువాయి)** రియాలిటీ (VR), ఆల్టర్నేట్ రియాలిటీ (AR), AI వంటి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అనుభవాలను అందిస్తున్నామని మరియు ఇంటి వద్ద కూర్చొన్న వారు కూడా మన ప్రాంతీయ వారసత్వాన్ని ఈ విధంగా అనుభవించగలుగుతున్నారని తెలిపారు. పర్యాటకుల భద్రత కోసం అత్యవసర SOS ఫీచర్లను కూడా ప్రవేశపెడుతున్నామని అన్నారు. మన రాష్ట్రం భౌగోళికంగా గొప్ప సంపదను కలిగి ఉందని, ప్రాచీన దేవాలయాలు, కోటలు మరియు గౌ. ముఖ్యమంత్రి మార్గదర్శనంలో ప్రారంభమైన కాలానుగుణ అభివృద్ధి కార్యక్రమాలు దీనికి నిలువెత్తు సాక్ష్యాలని, వీటిని నూతన సాంకేతికతతో సమర్పించేందుకు మేము సంకల్పబద్ధంగా పనిచేస్తున్నామని అన్నారు.

## తోతాపురి మామిడి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం ఆదుకుంటోంది

**(3వ పేజీ తరువాయి)** జరిగిందన్నారు. ఇందులో భాగంగా జిల్లా పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, ఉద్యాన వాన మరియు సిరి కల్చర్ డైరెక్టర్ డా కె.శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా అధికారుల బృందంతో దామలచెరువు మండీలను పర్యవేక్షించి అక్కడి రైతులతో,మండి యజమానులతో మామిడి సమస్యలపై మాట్లాడి చివరికాయ వరకు ప్రభుత్వం మద్దతు ధర ఉంటుందని రైతులకు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. ఉద్యాన ,వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారులు గ్రామ స్థాయిలో రైతులకు చివరి మామిడి కాయ వరకు మద్దతు ధర ఉంటుందని, మామిడి కాయలు పక్వానికి వచ్చినప్పుడే కోయాలని, ఏ ఫ్యాక్టరీ దగ్గర వేచి ఉండు సమయం తక్కువగా ఉందో అక్కడికే మామిడి కాయల్ని తోలాలని, పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా గ్రామసభలు అన్ని మండలాలలో నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు. గుజ్జు పరిశ్రమలను, రాంపులను, దామలచెరువు మండీలను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నామన్నారు. రైతులు సంయమనం పాటించాలని తెలియజేస్తూ ఎక్కడైనా తక్కువ ధరకు మామిడికాయలు తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుజ్జు పరిశ్రమల యజమానులతో, ర్యాంపు యజమానులతో కూడా సమావేశాలు నిర్వహించి మామిడికి ప్రభుత్వం నిర్దేశించిన ధరకే కొనుగోలు చేయాలని సూచించామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గుజ్జు పరిశ్రమలకు సుమారు 30,000 మెట్రిక్ టన్నులు,రాంపులు, మండీల వద్ద సుమారు 25,000 మెట్రిక్ టన్నుల మామిడి సేకరణ జరిగిందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## నేషనల్ ఎంఎస్ఎంఈ ఇంపాక్ట్ అవార్డ్స్-2025లో ఆంధ్రప్రదేశ్‌కు రజత పతకం ప్రధానం





**(3వ పేజీ తరువాయి)** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ అధికారులను అభినందించారు. అలాగే ఎపిఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకర రావు, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల కార్యదర్శి డా.ఎన్.యువరాజ్, రాష్ట్ర ఎం.ఎస్.ఎంఈ డెవలప్మెంట్ కార్పోరేషన్ సి.ఈ.ఓ. ఎం.విశ్వ సంబందిత అధికారులకు అభినందనలు తెలియజేసినట్లు పై ప్రకటనలో తెలిపారు.

## ఆస్పిరేషనల్ బ్లాక్ల అభివృద్ధికి కృషి చేయాలి

**(3వ పేజీ తరువాయి)** కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి గీతాంజలి గుప్తా అడిషనల్ సెక్రటరీ నీతి ఆయోగ్, నీతి ఆయోగ్ మెంబర్ వినోద్ కుమార్ పాల్ పాల్గొని పలు సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఆస్పిరేషనల్ బ్లాక్‌ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ నిధులు వచ్చేలా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. సాధించిన ప్రగతిని ఎప్పటికప్పుడు నీతి ఆయోగ్ వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, హౌసింగ్ పీడీ చిరంజీవి, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, జెడి అగ్రికల్చర్ వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జెడి శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డీఈవో శామ్యూల్ పాల్, డిప్యూటీ డిఎంహెచ్ఓ భాస్కర్, ఐసిడిఎస్ పిడి నిర్మల, డిడి గ్రౌండ్ వాటర్ శ్రీనివాస రావు, జిల్లా అస్పిరేషనల్ బ్లాక్స్ మండల కోఆర్డినేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రత్యేక ప్రణాళికతో ముందస్తు జాగ్రత్తలు

**(3వ పేజీ తరువాయి)** చేయాలని హైరిస్క్ కేసులు మాత్రం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. సిజేరియన్ ఆపరేషన్ ద్వారా కాన్పులు చాలా తక్కువ ఉండాలని తెలిపారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ లేకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అబార్షన్ పై నిఘా పెట్టి ప్రణాళికతో ముందుకెళ్లాల న్నారు. ఆర్ సి హెచ్, ఐడికి అభ ఐడి తప్పనిసరిగా 100%లింక్ చేయాలి. సికిల్ సెల్ అనీమియాను అన్ని ఎస్.టి జనాభా నందు బ్లడ్ టెస్టింగ్స్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట ప్రసాద్, డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ అనుష, డాక్టర్ గిరి,వేణుగోపాల్,జయరాముడు,రామ్మోహన్,శ్రీవాణి పాల్గొన్నారు.

### భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా జేసీ అధితి సింగ్

**(3వ పేజీ తరువాయి)** భూములను కొనుగోలు చేసి.. భూములు కోల్పోయినవారికి పరిహారం కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, వాటఇంకా ఇంకనూ పెండింగ్ లోవున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో.. ఎన్ హెచ్ఏఐ ఎస్డీసి వెంకటపతి, పీడి అశోక్ కుమార్, ఆర్&బి నేషనల్ హైవే ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, ఎన్‌హెచ్ ప్రాజెక్టుల ప్రనిధులు, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ, కంది సాగు చేస్తున్న రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వండి





**(3వ పేజీ తరువాయి)** వాటి మీద సూచనలు ఇవ్వాలన్నారు. తన వ్యవసాయ క్షేత్రం పక్కనే రైతు ముత్యాలప్ప సాగు చేసిన బీర, మొక్కజొన్న తదితర పంటలను పరిశీలించారు. ఎంత మేర పంట సాగు చేశారు.. దిగుబడి ఎలా ఉంది.. గిట్టుబాటు ధరలు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. గతంలో వ్యవసాయం వేరుగా ఉండేదని... ఇప్పుడు మారిన పరిస్థితులకు అనుగుణంగా రైతులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## శనివారం నాయుడుపేటలో విద్యుత్ అంతరాయం



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 27 :** నాయుడుపేట పట్టణంలో 28 - 06-25 తేదీ శనివారం తుమ్మూరు 33/11కేవీ సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తులు చేపట్టడం కోసం ఉదయం 9:00 గంటల నుంచి 1:00 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని నాయుడుపేట విద్యుత్ శాఖ ఏ.ఈ.ఈ ఎన్ శివశంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. నాయుడు పేట పట్టణం లోని తుమ్మూరు సబ్ స్టేషన్ నుండి వెళ్లే 11కెవి ఫీడర్‌లలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలియజేశారు. నాయుడుపేట పట్టణంతోపాటు తుమ్మూరు, చంద్రబాబునాయుడు కాలనీ, పాత ఎమ్మార్వో ఆఫీస్,భరత్ నగర్,ఎన్ఎస్ఆర్ కాలనీ,మంగపతి నాయుడు నగర్, కుమ్మరి వీధి, బేరిపేట,ఆర్ముగనగర్,రజకుల కాలనీ,మార్కెట్ వీధి,శివాలయం వీధి,గవర్నమెంట్ హాస్పిటల్ ,దర్గా రోడ్ ,రాజగోపాల పురం,శ్రీరామ్ నగర్,అశోక్ నగర్,బజార్ వీధి, గిండి వారి తోట, గరిడి వీధి, ఆర్టీసీ బస్టాండ్,గవర్నమెంట్ హాస్పిటల్ వీధి విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలియజేశారు. పట్టణ ప్రజలు, విద్యుత్ వినియోగదారులు తమ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## జగన్నాథ గట్టు కుడా నిధులతో పర్యాటక పరంగా అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం

### కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూలు, పెన్ పవర్ జూన్ 27 :** నగరంలో ఉన్న జగన్నాథ గట్టు వద్ద కుడా నిధులతో పర్యాటక పరంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు. శుక్రవారం నగరంలోని చాణిక్యపురి కాలనీలో ఉన్న కుడా కార్యాలయంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు గారితో కలిసి కుడా బోర్డ్ సమావేశాన్ని కుడా వైస్ ఛైర్మన్ మరియు జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కుడా పరిధిలో పలు గ్రామాల్లో జరిగిన పనులపై చర్చించారు. నగరంలో ఉన్నటువంటి జగన్నాథ గట్టు వద్ద చిల్డ్రన్ పార్క్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కుడా చైర్మన్ జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు. అదే విధంగా మాదకద్రవ్యాలను నియంత్రించేందుకు గాను పోలీస్ శాఖకు డ్రోన్‌ల మంజూరుకు బోర్డు ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, జిల్లా పర్యాటక శాఖ అధికారి విజయ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, డిటిసి శాంత కుమారి, డిఏఓ శ్రీనివాసులు, కుడా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు, పెన్ పవర్ జూన్ 27 :** ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీలో భాగంగా కలెక్టరేట్ లో ఉన్న ఈవీఎం గోడౌన్ ను శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి, రాజకీయ పార్టీ ప్రతినిధులు బిజెపి తరఫున సాయి ప్రదీప్, జనసేన పార్టీ తరఫున మంజునాథ్, బహుజన సమాజ్ వాదీ పార్టీ డిస్టిక్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ తరఫున తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ పి.రాజు, కాంగ్రెస్ పార్టీ తరఫున బజారన్న పాల్గొన్నారు.

## తోతాపురి మామిడి రైతులకు ప్రభుత్వం అందించనున్న రూ.4 సబ్సిడీ : జిల్లా కలెక్టర్



**చిత్తూరు, పెన్ పవర్ జూన్ 26 :** తోతాపురి మామిడి రైతులను ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.4ల ఆర్థిక సహాయం ను రైతులకు అందేలా చూడాలని మండల అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్ అసిస్టెంట్లు, తహశీల్దార్లు చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మామిడి అమ్మకం, ప్రభుత్వ సబ్సిడీ వివరాలపై గురువారం ఆర్‌డిఓలు, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుప్పం, పలమనేరు నియోజక వర్గాలలో గతంలో పండే దాదాపు 70 వేల మెట్రిక్ టన్నుల మామిడిని వ్యాపారవేత్తలు నేరుగా మామిడి తోటలకే వెళ్ళి కొనుగోలు చేసే వారని, ప్రస్తుతం ర్యాంప్‌ల వద్ద కొనుగోలు తగ్గిందన్నారు. కుప్పం, పలమనేరు నియోజక వర్గాలలో మామిడి గుజ్జు పరిశ్రమలు లేవని, ఈ కారణంగా జిల్లాలోని ఇతర మామిడి గుజ్జు పరిశ్రమల వద్దకు రైతులు పోటెత్తుతున్నారన్నారు. మామిడి కాయల దిగుబడి పెరిగి డిమాండ్ తగ్గడంతో మార్కెట్ లో మామిడి కాయల ధర తగ్గిందన్నారు. ప్రస్తుత పరిస్థితి కారణంగా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులకు అండగా మార్కెట్ ధరకు అదనంగా రూ.4లను రైతుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. మండలాలలో గల ర్యాంప్ లను మండల వ్యవసాయ, ఉద్యాన, సెరి కల్చర్ అసిస్టెంట్లు సందర్శించాలన్నారు. షిఫ్ట్ ల ప్రకారం పని చేయు సిబ్బంది ర్యాంప్ ల వద్ద రైతులు జరుపుతున్న అమ్మకం వివరాలను నిర్దేశించిన ప్రోఫార్మాలలో పూరించి కలెక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. ఈ క్రాప్ తో సంబంధం లేకుండా సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. తోతాపురి మామిడి రైతులకు ప్రభుత్వం అందించనున్న రూ.4 సబ్సిడీని సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వం అందించే రూ.4 సబ్సిడీ పొందడానికి రైతులు మామిడి కాయలను కోసిన తరువాత గుజ్జు పరిశ్రమలకు, మండీలకు, ర్యాంపులకు తరలించిన యెడల గుజ్జు పరిశ్రమలు, మండీలు, ర్యాంపుల వద్ద నియమించిన అధికారులకు రైతు పాస్ పుస్తకము, ఆధార్ కార్డు మరియు బ్యాంక్ వివరాలను ఇచ్చి నమోదు చేసుకోవాలన్నారు. రైతు స్వయంగా మామిడి తోట నుండి నేరుగా తమ పంటను వేరే రాష్ట్రాలకు సరఫరా చేసినా కూడా వివరాలను రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమాచారం ను విలేజ్ అగ్రికల్చర్, హార్టి కల్చర్, సెరికల్చర్ అసిస్టెంట్లు రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## జిల్లాకు బాసటగా ఐఎస్‌బి, బిల్ గేట్స్ ఫౌండేషన్ : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**వైఎస్ఆర్ కడప పెన్ పవర్, జూన్ 27 :** జిల్లాలోని గ్రామీణ ప్రాంత ప్రజల పౌష్టికాహారం మెరుగుపరిచేందుకు ఐ ఎస్ బి, బిల్ గేట్స్ ఫౌండేషన్స్ బాసటగా నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎనాక్ట్స్ ప్రాజెక్ట్ (ఎనేబుల్ అగ్రికల్చర్ న్యూట్రిషన్ కన్వర్జెన్స్ త్రు టెక్నికల్ సపోర్ట్) లో భాగంగా భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ పాలసీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ భాగస్వామ్యం తో జిల్లాలో పౌష్టికాహారం లోపం ఉన్న వారిని గుర్తించి పౌష్టికాహారం పెంపొందించడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గురువారం ఆన్లైన్ జూమ్ సమావేశం జరిగింది. జూమ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ పాలసీ ఐఎస్బి వారి ఆధ్వర్యంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారంతో జిల్లాలోని పౌష్టికాహార లోపంతో ఉన్న మహిళలకు పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ అందించేందుకు ఎనాక్ట్స్ ప్రాజెక్ట్ ద్వారా ఆకాంక్షిత జిల్లాలో భాగంగా మొదటగా చింత కొమ్మదిన్నె, జమ్మలమడుగు మండలాలలో అమలుచేసి తర్వాత జిల్లా వ్యాప్తంగా అమలు చేసేందుకు ఒప్పందం కుదిరిందన్నారు. గ్రామీణ కుటుంబాలకు పోషక ఆహారాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి పోషక అంశాలపై భారతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ పాలసీ ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ సహకారంతో జిల్లాలో అధ్యయనం చేయనున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఎనాక్ట్స్ ప్రాజెక్టులో సాంకేతిక మద్దతు ద్వారా పోషకార లోపం ఉన్న కుటుంబాలలోని మహిళలు పిల్లలపై దృష్టి సారించి జిల్లాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న వారందరికీ పౌష్టికాహారం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పౌష్టికాహార, ప్రోటీన్ ఆహార పదార్థాలను కొనలేని స్థితిలో చాలామంది ప్రజలు ఉన్నారని వారందరికీ అందుబాటులో సరసమైన ధరల్లో పౌష్టికాహారం బహుళ రంగ మార్కెట్ల ద్వారా ప్రజలకు అందించడానికి ఈ సంస్థలు కృషి చేస్తున్నాయని తెలిపారు. జిల్లాలో పోషకాహార లోపాన్ని తగ్గించడం, వివిధ మార్కెట్ల ద్వారా న్యూట్రిషన్ ఫుడ్ ను అందుబాటులోకి తీసుకురావడం వంటి వాటిపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పోషకాహారాన్ని అందించడానికి డిజిటల్ ఈ వోచర్లను కూడా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. డిజిటల్ ఓచర్లు ద్వారా న్యూట్రిషన్ ఫుడ్ ను బయట మార్కెట్లో తక్కువ ధరకే పొందవచ్చునని తెలిపారు. అలాగే ప్రతిరోజు పాలు,గుడ్లు తీసుకోవడం పట్ల ప్రజల్లో అవగాహనను పెంచడం జరుగుతుందన్నారు. సేంద్రియ పద్ధతిలో పంట ఉత్పత్తులకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. రాయలసీమ జిల్లాలలో కడప జిల్లాను లీడింగ్ హార్టికల్చర్ హబ్ గా మార్చడంలో బాగంగా ఐ ఎస్బి సర్వే ను ఉపయోగించుకొని ఉద్యాన శాఖ, ఐ ఎస్బి సమన్వయంతో పోషక విలువలు అధికంగా ఉండే పండ్ల తోటలపై దృష్టి సారించి న్యూట్రిషన్ ఆహార పదార్థాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

## తడలో 10 లక్షల విలువ చేసే హెచ్.పీ గ్యాస్ సిలిండర్ల చోరీ



**తడ,పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 27 :** తిరుపతి జిల్లా తడ మండలం బోడిలింగాలపాడు వద్ద హెచ్.పీ గ్యాస్ గోడౌన్ నందు గ్యాస్ సిలిండర్లు చోరీ జరిగింది. గ్యాస్ గోడౌన్ లో 19 కేజీల సిలిండర్లు 33, 5 కేజీల సిలిండర్లు 65, 14 కేజీల సిలిండర్లు 312 చోరీకి గురి అయ్యాయని హెచ్.పీ గ్యాస్ సిలిండర్ యాజమాన్యం తెలియజేశారు. రాత్రి 2:00 సమయంలో సీసీటీవీ లకు ఎదురుగా రేకులను అమర్చి బిల్డింగ్ మొత్తాన్ని ధ్వంసం చేసి సిలిండర్లు ఎత్తుకొని వెళ్ళిపోయారని తెలిపారు. ఒక దళిత మహిళలన్ని నన్ను ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. చోరీ విషయమై పోలీసుకు తెలియజేశామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

## 18 ఏళ్ళ తరువాత సంపు సరి చేసి త్రాగునీటి సమస్యకు చెక్





**సూళ్ళూరుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 27 :** సూళ్లూరుపేట పట్టణ ప్రజలకు దాహార్తిని తీర్చడం కోసం 2007 సంవత్సరం లో ప్రారంభించి నిరుపయోగంగా వదిలేసిన సంపు ను 18 ఏళ్ళ తరువాత ఉపయోగంలోకి తీసుకువచ్చి మున్సిపాలిటీ వారు ఒక అద్భుతానికి శ్రీకారం చుట్టారు, సూళ్ళూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ చొరవ తీసుకొని పట్టణ ప్రజలకు త్రాగునీటిని అందించాలన్న సంకల్పం తో మునిసిపల్ అధికారులతో సమీక్షించి ఈ సంపును పాత నీళ్ల ట్యాంకుకు జోడించి త్రాగునీటిని అందించడానికి శ్రీకారం చుట్టారు, మునిసిపల్ కమీషనర్ చిన్నయ్య పర్యవేక్షణలో ఇప్పుడు గాండ్ల వీధిలో నిరుపయోగంగా ఉన్న సంపు లోకి నీటిని వదిలి సంపులో నుండి ప్రక్కనే ఉన్న పాత నీటి ట్యాంకు కు త్రాగునీరు ఎక్కించి పట్టణ ప్రజలకు దాహార్తిని తీరుస్తున్నారు, నిరుపయోగంగా పడిఉన్న నీరు నిల్వ చేసుకునే సంపును ఉపయోగం లోకి తెచ్చిన మున్సిపాలిటీ వారు అభినందనీయులు.

## కడప జిల్లాలో వెలుగులో అలనాటి 18వ శతాబ్దం విగ్రహం



**బ్రహ్మంగారిమఠం పెన్ పవర్ జూన్ 27 :** బ్రహ్మంగారి మఠం మండలం రేకులకుంట గ్రామంలో ఎస్సీ కాలనీ దక్షిణాన 18వ శతాబ్దం నాటి విగ్రహం బయలు పడిందని రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ శుక్రవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మిశెట్టి మాట్లా డుతూ వైస్ ఎంపీపీ కూనపులి రాజశేఖర్ నాయుడు ఉదయం తన పొలాన్ని దృక్కి దున్ను చుండగా ఈ విగ్రహం బయల్పడిందన్నారు. అరుదైన ఈ విగ్రహం ఈ ప్రాంత అలనాటి చరిత్రను తెలియజేసేందుకు సాక్షాధారమని ఆయన చెప్పారు. ఇది ఒక మహిళా విగ్రహమని చెప్పారు.ఎడమవైపు కొప్పు ధరించి ఉందని తెలిపారు. మెడలో పెండెంట్ (పతకం) ధరించి ఉందని చెప్పారు. ఎడమవైపు చేతిలో ఒక చంటి పిల్లోడిని నడుముకు పట్టుకొని ఉందని రచయిత వివరించారు. కుడి వైపు చేతిలో ఒక పుష్పాన్ని చేపట్టినట్లు ఆనాటి శిల్ప కారులు అద్భుతంగా చెక్కారని ఆయన వెల్లడించారు. నడుము నుంచి వస్త్రాదరణ చేసినట్టు కానవ వస్తోందని చెప్పారు. కాళ్లకు, చేతులకు కడియాలు ధరించిన్నట్లు చిత్రీకరించారన్నారు. చెవులు చాలా పెద్దవిగా చెక్కారని చెప్పారు. ఈ విగ్రహం గురించిన సమాచారాన్ని కడప యోగివేమన విశ్వవిద్యాలయ లలిత కళల విభాగపు సహాయ ఆచార్యులు కోట మృత్యుంజయ్ రావుకి తెలుపగా ఆయన ఇది 18వ శతాబ్దం నాటి విగ్రహమని స్పష్టం చేశారని రమేష్ వివరించారు.

## బొగ్గు శేఖర్ రెడ్డి సొంత నిధులతో పారిశుద్ధ్య పనులు



**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూన్ 27 :** మండలంలోని బోడపాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వద్ద పారిశుధ్యం అధ్వానంగా ఉండటంతో గ్రామ టిడిపి నాయకులు బొగ్గు శేఖర్ రెడ్డి సొంత నిధులతో జెసిబి ని ఏర్పాటు చేయించి పనులను ప్రారంభించారు. గ్రామంలోని మురికి నీరు అంతా పాఠశాల సమీపంలో నిల్వ ఉండటంతో విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు. పరిస్థితిని గమనించిన టిడిపి నాయకులు సొంత నిధులు వెచ్చించి జెసిబి ఏర్పాటు చేయించి మురికి నీరు పరిశుభ్రమయ్యే మార్గాన్ని జెసిబి తో చేయించారు. పాఠశాలకు వెళ్లే రోడ్డు మార్గం లో మురికి నీరు నిల్వ ఉండి రహదారికి అడ్డంగా ఉండటంతో మురికి నీరు వెళ్లేందుకు గొట్టాన్ని ఏర్పాటు చేయించారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, పరిసర ప్రాంత గ్రామస్తులు టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్







**చిత్తూరు, పెన్ పవర్ జూన్ 26 :** జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం గాంధీ విగ్రహం సర్కిల్, దర్గా సర్కిల్, చర్చివీధి నుండి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. 1. మత్తు వద్దు- ఆరోగ్యం ముద్దు2. జీవితాన్ని ప్రేమించు- డ్రగ్స్ కు దూరంగా ఉండు 3. మత్తు ఆపకపోతే జీవితం చిత్తే 4. మత్తును ఆపి చూడు జీవితాన్ని గెలిచి చూడు5. గంజాయి జోలికి వెళ్ళకు- ఎంజాయ్ జీవితం వదలకు 6. యువత మత్తు- సమాజానికి విపత్తు 7. డ్రగ్స్ సరదా కాదు- మరణ శాసనం 8. డ్రగ్స్ వద్దు- ఫ్యామిలీ ముద్దు 9. డ్రగ్స్ ని తరిమి కొడదాం- యువతను కాపాడుదాం 10. ప్రతి సిగరెట్టు- మృత్యువు మెట్టు వినాదాలతో ర్యాలీ కొనసాగించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ అనే మహమ్మారిని మొక్కగా ఉన్నప్పుడే తుంచేసే ఉద్దేశంతో విద్యార్థిని విద్యార్థులకు యువకులకు అవగాహన కల్పించి డ్రగ్స్ బారిన పడకుండా చూడాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ బారిన పడి చాలా కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, వేల మంది జీవితాలు నాశనం అవుతున్నాయిని, ఆర్థికంగా వెనక బడడం జరుగుతున్నదని అన్నారు. కొంతమంది విద్యార్థిని, విద్యార్థులు తెలిసి, తెలియని వయసులో డ్రగ్స్ భారీన పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మాదకద్రవ్యాలను ఉపయోగించడం వలన సమాజానికి, మనకు మన భవిష్యత్తు తరాల వారికి, విద్యార్థులకు ఎంత ప్రమాదకరము తెలియజేసేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మాదకద్రవ్యాలు మనకు కనపడకుండా మన చుట్టూ చేరి మన కుటుంబాన్ని మన భవిష్యత్తును నాశనం చేస్తాయని అన్నారు. ఇందుకోసం మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయడంలో భాగంగా ప్రతి కళాశాల యాజ మాన్యం వారి కళాశాలలో మాదకద్రవ్యాల వాడకంపై జిల్లాలోని వివిధ శాఖలు, విద్యాసంస్థలు మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి, పోలీసు వ్యవస్థ, ప్రభుత్వ యంత్రాంగం అందరూ కలిసి మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను విద్యార్థిని విద్యార్థులకు యువతకు ప్రజలకు అందరికీ అవగాహన కల్పించి డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ సమాజంలో విద్యార్థిని, విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకం రవాణా చేయడం పై గత సంవత్సరం చిత్తూరు జిల్లాలోనే మొత్తంగా 240 పైగా కేసులు పెట్టి 1440 కేజీల మాదాక ద్రవ్యాలను సీజ్ చేయడం జరిగింది. 740 మందిని కూడా అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థిని, విద్యార్థులు, యువతకు తెలిసో తెలియక కొంతమంది మాదక ద్రవ్యాలకు బానిసగా మారుతున్నారన్నారు. మాదకద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన, నిల్వ ఉంచిన, రవాణా చేసిన నేరంగా పరిగణించబడుతుందని దీనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి మణికంఠ చందోలు, జిల్లా జడ్జి భారతి, నగరపాలక మేయర్ అముద, చుడా ఛైర్మన్ కఠారి హేమలత, అడిషనల్ ఎస్ పి నందకిషోర్, కూటమి పార్టీ ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, ఎక్సైజ్ ఏఎస్ పి శ్రీనివాస్, జెట్పిసిఈఓ, డిపిఒ, డిఎంహెచ్ ఓ, ఐసిడిఎస్ పిడి, బిసి వెల్ఫేర్ అధికారి, కార్మిక శాఖ అధికారి, జిల్లా అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

## పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 27 :** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ఆయా శాఖల అధికారులు ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 59వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయా శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని, జిల్లాను అగ్రస్థానంలో పెట్టేలా చూడాలన్నారు. రాష్ట్రంలో మిగతా జిల్లాలకన్నా భూమి గుర్తింపు, అప్పగింత చేస్తున్నామని, పరిశ్రమల వారికి భూమి అప్పగింతలో ఏదైనా సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 2020- 23 మరియు 2023- 27 పాలసీలో 17 యూనిట్లకు గాను 114 లక్షల 17 వేల 956 రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. పీఎంఈజీపీ పథకం మరియు స్టాండప్ ఇండియా పథకం ద్వారా లబ్ధి పొంది విజయవంతంగా నడుస్తున్న వారి విజయగాథలు క్రోడీకరించి, అందరినీ ప్రభావితం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ అధికారిని ఆదేశించారు. జల శక్తి మిషన్ ద్వారా పరిశ్రమలలో నీటిని పరిరక్షించేందుకు చెక్ డ్యాములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాలను గుర్తించాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ని ఆదేశించారు. అనంతరం ఎల్డిఎం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా వార్షిక ప్రణాళికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, సిటీఓ ప్రతినిధి మురళీ మోహన్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిటిసి వీర్రాజు, ఏపీపీసీబి ఈఈ మునిప్రసాద్, ఫ్యాక్టరీస్



డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, సోషల్ వెల్ఫేర్ ఏఎస్డబ్ల్యుఓ దామోదర్, ఎల్డిఎం నరేష్ రెడ్డి, మైన్స్ ఏజి ఆదినారాయణ, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ దేవకాంతమ్మ, జిల్లా పరిశ్రమల శాఖ ఎడి రాజశేఖర్ రెడ్డి, ఏపీఎస్ఎఫ్సి బిఎం హమీద్ అన్సారీ, డిఎల్పిఓ విజయ్ కుమార్, డిఐఏ ప్రతినిధి రాజశేఖర్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, స్కిక్కి ప్రతినిధి రాజ్ కుమార్, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రతినిధి రంగారెడ్డి, ఫ్యాఫ్సియ ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి నరసింహులు, ఆయా శాఖల అధికారులు, పలువురు మెంబర్లు పాల్గొన్నారు.

## పెళ్లకూరు మండల పార్టీ అధ్యక్ష ఎంపిక అభిప్రాయం జరగనట్టా... లేదా?





**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 27 :** తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవుల ఎంపిక ప్రక్రియ సూళ్లూరుపేట నియోజకవర్గంలో శుక్రవారం ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ పార్టీ పరిశీలకులుశివ ప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, శివ కుమార్ సమక్షంలో నాయుడుపేట శ్రీనివాస కళ్యాణ్ మండపం నందు ప్రారంభించారు. మొదటి విడతగా ఓజిలి మండలం పార్టీ అధ్యక్షుల ఎన్నిక కోసం పంచాయతీల నుండి వచ్చిన మండల స్థాయి గ్రామస్థాయి నాయకులతోపాటు సభ్యత్వం ఉన్నకార్యకర్తలుహాజరయ్యారు. ఎంపిక విధానం గురించి ఎమ్మెల్యే విజయ్ శ్రీ జిల్లా పార్టీ పరిశీలకులు సామరస్యంగా ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయాలని తెలియజేశారు. కానీఅందుకు భిన్నంగా అంతర్గతంగా దాగివున్న వర్గ విభేదాలు ఒక్కసారిగా గుప్పుమన్నాయి. 20 ఏళ్లుగా పనిచేసిన విజయ్ కుమార్ నాయుడు పదవిని ఆశించకుండా త్యాగం చేస్తున్నట్లు సంకేతాలు కనిపించడంతో గుణ్ణం మధుసూదన్ రెడ్డి ఒకే అభ్యర్థి పార్టీ అభ్యర్థి రేసులో ఉన్నట్టు అక్కడి వాతావరణం చోటు చేసుకుంది. కానీ సగుటూరు, కురుగొండ, ఓజిలి గ్రామపంచాయతీ నాయకులు, కార్యకర్తలు మండల పార్టీ అధిష్టానం పై వాదోప వాదనకు దిగి కొన్ని నిమిషాలు ఎమ్మెల్యే, పరిశీలకుల సమక్షంలో నే గొడవలకు దిగడంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. కొంతసేపటికి వాతావరణం సద్దుమనగడం నాయకులు శాంతించడంతో గ్రామ కమిటీలు ఎంపికైన నాయకులు అభ్యర్థి పేరును పరిశీలకులకు తెలియజేయడం జరిగింది. వీరి అభిప్రాయ సేకరణతో పాటు ఐ వి ఆర్ ఫోన్ కాల్స్ అభిప్రాయ సేకరణతో అభ్యర్థిని ఖరారు చేయడం జరుగుతుందని పరిశీలకులు వెల్లడించారు. రెండో విడతగా మధ్యాహ్నం పెళ్లకూరు మండలం అభ్యర్థి ఎంపికకు పోటీల్లో ఉన్న అభ్యర్థులు పోటాపోటీగా బల నిరూపణ కోసం ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో ప్రజలను తరలించడంతో ఎన్నిక స్థలం వద్ద పలు చర్చిని అంశంగా మారింది. వేలాదిగా వచ్చిన జనాభా వాహనాలు జాతీయ రహదారిపై ఎన్నికల వాతావరణం సృష్టించారు. ఉదయం జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకుని పరిశీలకులు , ఎమ్మెల్యే, ఇంచార్జ్ పంచాయతీ స్థాయి నుండి ఇద్దరు లేక ముగ్గురు మాత్రమే లోపలికి ఆహ్వానించారు. ప్రధమంగా గ్రామ బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకొని ఓ వ్యక్తిని ప్రతిపాదించాలని సూచించినట్లు. విశ్వసానియా సమాచారం గ్రామపంచాయతీ స్థాయి నుండి ప్రతిపాదించడమే కాకుండా పార్టీ కార్యాలయం నుండి ఐ వి ఆర్ కాల్స్ అభిప్రాయ సేకరణ అనంతరమే అధ్యక్షులను ఖరారు చేయడం జరుగుతుంది అన్నారు. కానీ పెళ్లకూరు మండలంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన సంచి కృష్ణయ్య కొనసాగుతున్న పార్టీ అధ్యక్షుడు పదవికి గండం ఏర్పడుతుంది అన్న సమాచారంతో ముందుగానే జన సమీకరణతో బలనిరూపణకు దిగారు. కానీ అధ్యక్ష రేసులో ఉన్న యువ నాయకుడు శిరసనం భేటీ చైతన్య కృష్ణారెడ్డి , మూడో వ్యక్తి దేవా రెడ్డి నాగేందర్ రెడ్డి పోటీ రేస్ లో ఉన్నట్టు తెలుగుదేశం పార్టీలోనే కొందరు పుకార్లు చేస్తున్నారు. రాష్ట్ర యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు యువతకు పార్టీ పగ్గాలు ఇచ్చి అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ఆలోచన అమలు అయితే చైతన్య కృష్ణారెడ్డిని పదవి వరించిన ఆశ్చర్యపోనవసరం లేదు. నేడు కొనసాగుతున్న పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య అటు ఎమ్మెల్యేకి ఇటు నియోజకవర్గ ఇన్చార్జి కి నమ్మకమైన వ్యక్తిగా, అసెంబ్లీ ఎన్నికల్లో కృషి చేసిన నాయకుడిగా గుర్తింపు ఉండడంతో తిరిగి మళ్లీ ఆయననే పార్టీ అధ్యక్షులుగా ఎంపికయ్యే మార్గాలు ఉన్నట్టు సమాచారం. ఏది ఏమైనా పార్టీ అధ్యక్షుల సమస్త గత ఎన్నిక పార్టీ కార్యకర్తల్లో ఉత్కంఠం రేకెత్తించి కొత్త ఉత్తేజాన్ని నెలకొల్పింది.

## లక్ష 50 వేల రూ..సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ : మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల పెన్ పవర్ జూన్ 27 :** పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మంత్రి ఫరూక్ గారి క్యాంపు కార్యాలయంలో (రాజ్ టాకీస్) నందు నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన శీలం నిర్మల కు (రూ..1,50,000) లక్ష 50 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, వారి స్తోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్‌కి విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన శీలం నిర్మలకు (రూ..1,50,000) లక్ష 50 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కొట్టాల గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కొట్టాల శివ నాగిరెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలకు వేదిక' కడప ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్



**కడప, పెన్ పవర్ జూన్ 27 :** అత్యున్నత లక్ష్యాలను చేరుకోవడానికి విద్యార్థులకు ఉన్న అద్భుత వేదిక కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్ కళాశాల) అని.. ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ అన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ పీజీ సెట్ 2025) ఫలితాలలో ఎం.కామ్ సబ్జెక్ట్ నందు రాష్ట్ర వ్యాప్తంగా మొదటి ర్యాంకును సాధించిన కళాశాల విద్యార్థి ఎం. చిన్మయ వెంకట సాయికి శుక్రవారం తన చాంబర్ నందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ నగదు బహుమతి అందించి సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఆర్ట్స్ కళాశాలలో అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని కంప్యూటర్ ల్యాబ్, ఎన్.సి.సి, స్పోర్ట్స్, విశాలమైన ఆట స్థలము మరియు అతిపెద్ద లైబ్రరీ అదేవిధంగా ఏ కళాశాలలో లేని అత్యున్నత అర్హతలు గల అధ్యాపకులు విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. కావున విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను ఆర్ట్స్ కళాశాలలో చేర్పించి పిల్లల బంగారు భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. రమేష్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్. రామకృష్ణ, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు మరియు ఎన్.సి.సి అధికారి కెప్టెన్. డాక్టర్. నీలయ్య, డాక్టర్ మధుసూదన, డాక్టర్ నాగరాజు, డాక్టర్ కృష్ణవేణి, శివరాం, రెడ్డి భాష, రాధిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు మరియు వాటిని రవాణా చేస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ జగదీష్





**అనంతపురం పెన్ పవర్,జూన్ 27 :** మాదకద్రవ్యాలకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సంబంధించి బోర్డు ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ను విద్య సంస్థ ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి మలోల తో కలసి జిల్లా ఎస్పీ పి.జగదీష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోను పాఠశాలలు, కళాశాలలు డిగ్రీ కళాశాలలో ఇంజనీరింగ్ కళాశాలలో టోల్ ఫ్రీ నంబర్ 1972 బోర్డు ఏర్పాటు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాలు వినియోగం, అక్రమ రవాణా, అమ్మకాలు, వంటి అంశాలపై సమాచారం అందజేయాలన్న సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాల పై ఫ్లయర్స్ కార్డ్స్ హెచ్ డి రూపంలో చేసి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను, పాఠశాలలో కళాశాలలో డిగ్రీ కళాశాలలో, ఇంజనీరింగ్ కళాశాలలోను ప్రజల సమూహంగా ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేసి యువత మరియు ప్రజల్లో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తో పాటుగా జైళ్లకు పంపడం జరుగుతుందన్న సమాచారాన్ని యువత కు పూర్తి అవగాహన చేయాలన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా అధికారులు అందరు సమన్వయంతో పర్యవేక్షించాలని చూచించారు. మాదక ద్రవ్యల పై ఈగల్ టాస్క్ ఫోర్స్ వ్యవస్థను ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందని వీరు అనునిత్యం గమనిస్తూ ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పీ శ్రీనివాస్ రావు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి. అర్చన, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## “పులివెందుల సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ విజిట్”




**పులివెందుల పెన్ పవర్ జూన్ 27 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు పులివెందుల సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, అనంతరం జైలు పరిసరాలను, రిజిస్టర్‌లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే పులివెందుల మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమములో పులివెందుల సబ్ జైలు సూపర్డెంట్, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్, 22ఏ సమస్యల పరిష్కారానికి చర్యలు : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 27 :** అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం రాత్రి జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్సి/ డిఎల్ఎస్సి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ ని, 22ఏ భూములను తొలగించేందుకు, “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి 19 క్లెయిమ్స్ ని విచారించడం జరగగా, అందులో 12 ఆమోదించగా, 3 తిరస్కరించగా, 4 దరఖాస్తులను పునః పరిశీలించాలన్నారు. డాటెడ్ ల్యాండ్స్ కి సంబంధించి 28 క్లెయిమ్స్ ని విచారించడం జరగగా, అందులో 24 క్లెయిమ్స్ ని ఆమోదించగా, 4 క్లెయిమ్స్ ని పునః పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## టిఎస్ఆర్ గ్రాండ్ ఇన్... సకల సదుపాయాలతో...







కడప పెన్ పవర్ జూన్ 27 : సుధాకర్ రెడ్డి & సన్స్ ఆహ్వానం మేరకు కడప నగరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో టిఎస్ఆర్ గ్రాండ్ ఇన్ లాడ్జిని ప్రారంభించిన వైఎస్ఆర్సిపి కడప ఈస్ట్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు సాయినాథ్ శర్మ, వైఎస్ఆర్సిపి యువ నాయకులు పెద్దిరెడ్డి రఘునాథ రెడ్డి, ఫైనాన్స్ మధుసూదన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు.

## మార్కాపురం అభివృద్ధికి సహకరించండి

### సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే కందుల



**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూన్ 27 :** మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ని కలిసి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలతో కూడిన పత్రాన్ని అందజేశారు. పట్టణం నుండి రైల్వేస్టేషన్ రోడ్, మార్కాపురం నుండి తర్లుపాడు రోడ్, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇందిరమ్మ కాలనీ లో త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, దూపాడు సాగర్ కుడి కాలువ నుంచి మార్కాపురం పట్టణానికి త్రాగునీరు, పైపులైన్ అభివృద్ధి వంటి పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాటికి నిధులు కేటాయించి, త్వరగతిన పూర్తి చేయటానికి ఆదేశించాలని కోరారు. వాటిపై బాబు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే వీటన్నిటిపై దృష్టి సారించి నిధులు కేటాయిస్తామని హామీ ఇస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## హిందీ భాషా పరిక్షల్లో శ్రీకాళహస్తి గిరిజన గురుకుల విద్యార్థులు ప్రతిభ





**శ్రీకాళహస్తి : పెన్ పవర్ ప్రతినిధి జూన్ 27 :** ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ నిర్వహించిన హిందీ భాషా పరిక్షలో A. P.T. W.R School of excellence పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ ఫిబ్రవరిలో నిర్వహించిన పరిక్ష ఫలితాలు మంగళవారం విడుదల చేశారు. ఈ పరిక్షకు పాఠశాల నుంచి 73 మంది హాజరు కాగా ప్రథమ శ్రేణిలో ప్రవేశిక, ప్రథమ, మధ్యమ, ఉత్తమ, విశారద వరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానాచార్యులు శ్రీ. ఎన్. నాగేశ్వరావు తెలిపారు. ఎం. యోగితాబాయి, ఆర్. రేవతి, ఎం. శ్రావణి, ఎం. భార్గవి, అర్చనాంజలి బాయి, కే. పల్లవి ప్రథమ పరీక్షల్లో 93% మార్కులతో జిల్లాలో సంయుక్తంగా ప్రథమ స్థానంలో నిలిచారు. ఉత్తమ పరీక్షలలో బి. అమృత 90% మార్కులతో జిల్లాలో రెండవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల అభినందన సమావేశంలో విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు మల్లీశ్వరి, భానుమతి, వేణు నాయుడు, నాగిరెడ్డి, జయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ శ్రీకాళహస్తి కేంద్ర వ్యవస్థాపకులు తాల్లపల్లి మల్లికార్జున్ నాయుడు, ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు హిందీ పండిట్ విజయలక్ష్మి ని అభినందించారు.

## అగ్నిప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన హరీష్ బాబు







**బత్తలపల్లి, పెన్ పవర్ జూన్ 27 :** బత్తలపల్లి మండలంలో నున్న మోహన్ ట్రేడర్స్ అనే ఎరువుల దుకాణంలో గురువారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. బాధితుడు మోహన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, రాత్రి దుకాణం మూసివేసి ఇంటికి వెళ్లిన అనంతరం అనూహ్యంగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో లక్షల రూపాయల విలువైన ఎరువులు, ఇతర వస్తువులు దగ్ధమయ్యాయని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సంఘటనపై తక్షణమే స్పందించారు. ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబుని సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించాలని సూచించారు. అలాగే, బాధితుడు మోహన్ రెడ్డిని స్వయంగా ఫోన్ ద్వారా పరామర్శించి, ఈ కష్టసమయంలో ప్రభుత్వం మీతో ఉంది. పూర్తిగా ధైర్యంగా ఉండండి. అవసరమైన సహాయాన్ని అందిస్తాం, అంటూ భరోసానిచ్చారు. ఆదేశాల మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న హరీష్ బాబు గారు స్థానికులతో కలిసి బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ అగ్నిప్రమాదం మోహన్ రెడ్డి గారికి తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలిగించింది. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత రైతులకు అవసరమైన ఎరువులు అందిస్తూ ఆయన గ్రామీణ వ్యవసాయానికి మద్దతుగా నిలిచారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్, ఆకులేటి వీరనారప్ప, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం మార్కెట్ యార్డులో పారా స్పోర్ట్స్ ప్రచార యాత్ర ఘనంగా నిర్వహణ : హరీష్ బాబు





**ధర్మవరం, పెన్ పవర్ జూన్ 27 :** పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ధర్మవరం మార్కెట్ యార్డులో నిర్వహించిన పారా స్పోర్ట్స్ ప్రచార యాత్ర ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నియోజకవర్గ ఇంచార్జి హరీష్ బాబు పారా అథ్లెట్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పారా క్రీడలు కూడా సాధారణ క్రీడలకే సమానమైనవి. వీటిని పట్టించుకోవడం, ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశీస్సులు, మార్గదర్శకత వల్లే ఇలాంటి కార్యక్రమాలు పట్టణాలను దాటి గ్రామస్థాయికి విస్తరిస్తున్నాయి. ప్రభుత్వం పారా క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది. వీరి కృషి, పట్టుదల మరెవరికీ తగ్గదని గర్వంగా చెప్పొచ్చు. అని పేర్కొన్నారు. ప్రచార యాత్రలో భాగంగా పారా అథ్లెట్లు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రజలలో స్ఫూర్తిని నూరిపోసారు. కార్యక్రమానికి స్థానిక ప్రజలు, విద్యార్థులు, క్రీడాభిమానులు పెద్దఎత్తున హాజరై పారా క్రీడాకారులను అభినందించారు.

ఈ సందర్భంగా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మరియు మంత్రి సహకారంతో మరిన్ని అవకాశాలు అందుబాటులోకి రావడం పారా అథ్లెట్లకు భవిష్యత్తులో మరింత మెరుగైన విజయాలు సాధించేందుకు దోహద పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, బిజెపి నాయకులు పోతుకుంట రాజు, జనసేన నాయకులు అరిగెల భాస్కర్, బీజేపీ నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల్లో పారతదర్శకత : కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి



**కడప పెన్ పవర్ జూన్ 27 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభుత్వ శాఖల్లో పారదర్శకతను పెంచుతూ, పరిపాలనలో వేగాన్ని తీసుకువచ్చి, ప్రజలకు ముఖ్యమైన పౌర సేవలు అన్నింటిని సత్వరంగా అందించేందుకు సాంకేతికతను ఉపయోగిస్తూ ముందుకు సాగుతోంది. అందులో భాగంగా, నేడు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి మరియు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో, పురపాలక శాఖ ద్వారా సరఫరా చేసిన ట్యాబ్‌లను కడప నగరంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ లో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ లకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాధవి రెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు నాణ్యమైన మరియు పారదర్శక సేవలు అందించడంలో ఈ ట్యాబ్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. మెప్మాలో పనిచేస్తున్న ఆర్‌పిలు, సిఓల ఏవైనా అవసరాలు ఉంటే, తాను వారికి అండగా నిలబడతానని పేర్కొన్నారు.



## ధర్తీ ఆప జన్ భగీరథి అభియాన్ పై అవగాహన : గారపెంట చెంచుగూడెంలో గిరిజన సంక్షేమంపై విస్తృత ప్రచారం

**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 27 :** గారపెంట చెంచుగూడెంలోని చెంచు కమ్యూనిటీ హాల్లో శుక్రవారం ధర్తీ ఆప జన్ భగీరథి అభియాన్ అవగాహన సదస్సు నిర్వహించారు. గిరిజన సంక్షేమం విజన్ నుండి మిషన్ కి అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ కె.వెంకటేశ్వర్లు, వివోపీఆర్డీ వై.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ ప్రతి గిరిజన కుటుంబం ప్రభుత్వ పథకాలన్నీ వినియోగించుకోవాలని, అందుబాటులో ఉన్న సేవలను పూర్తిగా పొందాలని సూచించారు. ఆధార్ కార్డ్, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన, పీఎం ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, కిసాన్ క్రెడిట్ కార్డ్, పీఎం జనధన్ యోజన, జ్యోతిభీమా యోజన, పీఎం విశ్వకర్మ, మాతృ వందన యోజన, క్యాస్ట్ సర్టిఫికెట్, మిషన్ ఇంద్రధనుష్, ఎంజీఎన్ఆర్ఇజిఎస్, ముద్ర యోజన, పోషణ అభియాన్, స్టాండ్ అప్ ఇండియా, బెల్ పెయింటింగ్స్, హ్యాపీ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ కార్డ్స్, పివిటిసి హౌస్‌హోల్డ్ వంటి పథకాల వివరాలు అందించారు. వివోపీఆర్డి వై.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆధార్ లేని వారికి సెంటర్లు ఏర్పాటు చేసి బయోమెట్రిక్ సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.

## జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ పిలుపు



**గుడ్లూరు, పెన్ పవర్, జూలై 27 :** వచ్చేనెల అనగా జులై 9వ తేదీన దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం పొట్లూరు గ్రామంలో, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సెక్టర్ మీటింగ్, బర్రె తిరుపతమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ మీటింగ్ లో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా, అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన మండిపడ్డారు. తల్లికి వందనం అంగన్వాడి పిల్లలకు వేయకుండా వీరికి మొండి చేయి చూపించారన్నారు. సాధికార సర్వేలో ప్రభుత్వ ఉద్యోగి 12000 జీతం అని నమోదు అయినందున, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవి రాకుండా పోతున్నాయన్నారు. రోజుకు 12 గంటలు పని చేయాలని చెప్పేసి రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించడం వలన, కార్మికులపై పని భారం పెరిగి ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ విధానాలను నిరసిస్తూ, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అన్ని యాప్ లు రద్దుచేసి ఒకే యాప్ కింద తీసుకురావాలని, తల్లికి వందనం అంగనవాడి పిల్లలందరికీ వర్తింపజేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 4 లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ, జూలై 9వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా, అంగన్వాడీ సెంటర్లు మూసివేయాలని ఆయన పిలుపునిచ్చారు. జూలై 9వ తేదీన గుడ్లూరు లో జరిగే భారీ ర్యాలీలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య, సెక్టర్ లీడర్లు కొమరగిరి సునీత, చేవూరు వరలక్ష్మి, పాటి కృష్ణకుమారి, రమాదేవి, ఈశ్వరమ్మ, ప్రసన్న, మాలకొండమ్మ, పద్మశ్రీ, విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో శాతం రాయితీ కల్పించాలి

- జిల్లా కలెక్టర్‌కు ఎపిడబ్ల్యుజెఎఫ్ వినతి
- ఏడాది పాలన పూర్తి చేసుకున్న కలెక్టర్‌కు అభినందనలు



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 27 :** జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలలు, కళాశాలల్లో 50 శాతం రాయితీ అవకాశం కల్పించాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా మాజీ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్వి బ్రహ్మం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియ ను కోరుతూ వినతిపత్రం అందజేశారు. ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా ఏ.తమీమ్ అన్సారియా బాధ్యతలు చేపట్టి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు స్థానిక కలెక్టర్ చాంబర్లో శుక్రవారం కలెక్టర్ తమీమ్ అన్సారియాను జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా మాజీ అధ్యక్ష,కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్ వి బ్రహ్మం మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజానీకానికి నిత్యం సేవ చేయాలని పరితపించే కలెక్టర్ తమీమ్ అన్సారియా అని కొనియా డారు. ‘బంగారు బాల్యం. కార్యక్రమానికి స్కోచ్ అవార్డ్ సాధించటం సంతోషంగా ఉందన్నారు. పి–4 కార్యక్రమ ప్రత్యేక మార్గదర్శిగా కలెక్టర్ వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన బాధిత కుటుంబాలను దత్తత తీసుకోవాలనే నిర్ణయం అభినందనీమన్నారు. భవిష్యత్‌లో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎతమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పదంలో నడిపించడానికి మీడియా పాత్ర ఎంతో కీలకమైందన్నారు. అందరి సహకారంతో జిల్లాను ప్రగతి పదంలో నడుపుతామన్నారు. జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ రాయితీ, కోసం డిఇఒకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇస్తామని, ఉత్తర్వులు అమలు చేయాలని డిఇఒ ద్వారా మండల విద్యా శాఖాధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సినియర్ జర్నలిస్టులు ఫైరోజ్ బేగ్, పి.విజయ భాస్కర్ రెడ్డి, రవికిరణ్, ఎం.అంజయ్య, పి9 మేనేజింగ్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్, మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వి.నాగేశ్వరరావు, ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు వి.భక్తవత్సలం, జిల్లా కార్యదర్శి దాసరి సునీల్, కోశాధికారి వి.కోటయ్య, ఉపాధ్యక్షురాలు షేక్ ఖుషీ దా, జిల్లా కమిటి సభ్యులు ఎం.ప్రసాద్ బాబు, ప్రచార కమిటీ కార్యదర్శి ఎల్.రాజు, బోడ్డు శ్రీనివాసరావు, పి.శ్రీనివాస్ కెమెరామెన్ టి.బాలాజి కుమార్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ధర్తీ ఆప జన్ భగీరథి అభియాన్‌పై అవగాహన

**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 27 :** గారపెంట చెంచుగూడెంలోని చెంచు కమ్యూనిటీ హాల్లో శుక్రవారం ధర్తీ ఆప జన్ భగీరథి అభియాన్ అవగాహన సదస్సు నిర్వహించారు. గిరిజన సంక్షేమం విజన్ నుండి మిషన్ కి అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ కె. వెంకటేశ్వర్లు,వివోపీఆర్డీ వై. శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ ప్రతి గిరిజన కుటుంబం ప్రభుత్వ పథకాలన్నీ వినియోగించుకోవాలని, అందుబాటులో ఉన్న సేవలను పూర్తిగా పొందాలని సూచించారు. ఆధార్ కార్డ్, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన, పీఎం ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, కిసాన్ క్రెడిట్ కార్డ్, పీఎం జనధన్ యోజన, జ్యోతిభీమా యోజన, పీఎం విశ్వకర్మ, మాతృ వందన యోజన, క్యాస్ట్ సర్టిఫికెట్, మిషన్ ఇంద్రధనుష్, ఎంజీఎన్ఆర్ఇజిఎస్, ముద్ర యోజన, పోషణ అభియాన్, స్టాండ్ అప్ ఇండియా, బెల్ పెయింటింగ్స్, హ్యాపీ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ కార్డ్స్, పివిటిసి హౌస్‌హోల్డ్ వంటి పథకాల వివరాలు అందించారు.వివోపీఆర్డి వై. శ్రీనివాసులు మాట్లాడుతూ ఆధార్ లేని వారికి సెంటర్లు ఏర్పాటు చేసి బయోమెట్రిక్ సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాల లబ్ధిని వినియోగించుకొని గ్రామ అభివృద్ధికి భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కె శామ్యూలు,మండల అసిస్టెంట్ ఎన్జీవో కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, చెంచు గూడెం ప్రజలు పాల్గొన్నారు.

## ఎడిటర్ వ్యూ

# కమలం కన్ను పడిందా?

వైసీపీ అధినేత జగన్ చేస్తున్న వ్యాఖ్యలపై కూటమి పార్టీలోని రెండు పార్టీలే ఎక్కువగా స్పందిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఎటూ అందులో ముందుంటుంది. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కూడా జగన్ వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. కానీ మూడో మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ మాత్రం జగన్ విషయంలో ఎందుకో మౌనంగా ఉన్నట్లు కనిపిస్తుంది. జగన్ చేసే విమర్శలను తిప్పికొట్టడానికి బీజేపీ నేతలు ఎవరూ పెద్దగా ముందుకు రావడం లేదు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నేతలు ఎవరూ జగన్ పై విమర్శలు చేయకపోవడం ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారిందంటున్నారు. కనీసం రాష్ట్రంలో బీజేపీ లో ఉన్న జగన్ వ్యతిరేక నేతలు కూడా పెదవి విప్పడం లేదు.

**మోదీ మొదలు...**

ప్రధాని నరేంద్ర మోదీ నుంచి మొదలు పెడితే కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వచ్చినా జగన్ ప్రస్తావన తేవడం లేదంటున్నారు తెలుగు తమ్ముళ్లు. గతంలో రాష్ట్రానికి వస్తే మోదీ, నిర్మాలా సీతారామన్, అమిత్ షా వంటి వారు వచ్చినప్పుడు చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా విమర్శలు చేసే వారని, కానీ నేడు కేంద్ర మంత్రులు సయితం జగన్ పేరు ప్రస్తావించకపోవడం ఎక్కడో డౌట్ కొడుతుందని అంటున్నారు. రాజధాని అమరావతి పనుల రీలాంచ్ కు వచ్చిన సందర్భంలోనూ ప్రధాని నరేంద్ర మోదీ జగన్ పేరును తన ప్రసంగంలో చోటు ఇవ్వలేదు. ఇక జగన్ కు బీజేపీలో వ్యతిరేకులు రాష్ట్రంలో చాలా మంది నేతలున్నారు. పురంద్రీశ్వరి, సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారు కూడా మౌనంగా ఉన్నారు.

**జగన్ పర్యటనల్లో...**

వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఇటీవల పొదిలి, రెంటపాళ్ల పర్యటనల్లో అపశృతి జరిగింది. పొదిలిలో వైసీపీ కార్యకర్తలు పోలీసులపై రాళ్లు రువ్వారంటూ కేసు నమోదయింది. అలాగే రెంటపాళ్ల పర్యటనలో జగన్ వాహనం కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి చెందినట్లు మరో కేసు నమోదయింది. అయినా సరే టీడీపీ, జనసేన నేతలు మినహాయించి బీజేపీ నేతల నుంచి రియక్షన్ పెద్దగా రాకపోవడం తెలుగుదేశం పార్టీలో చర్చనీయాంశమైంది. టీడీపీ సోషల్ మీడియాలో కూడా పలువురు సైకిల్ పార్టీ అభిమానులు ఇదే అనుమానాలను ప్రశ్నిస్తున్నారు. జగన్ పట్ల అంత సాఫ్ట్ కార్నర్ కమలం పార్టీకి ఎందుకు వచ్చిందన్న ప్రశ్నలతో అధినాయకత్వాన్ని నిలదీస్తున్నారు.

**నివేదికలు అందాయా?**

జగన్ పర్యటనలకు వస్తున్న ప్రజా స్పందనతో కేంద్ర ఇంటలిజన్స్ నివేదికలు ఏమైనా బీజేపీకి అందాయా? అన్న అనుమానాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర పార్టీ నుంచి ఆదేశాలు ఏమైనా వచ్చాయా? అని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై దారుణమైన విమర్శలు చేస్తున్నప్పటికీ కమలం పార్టీ నేతలు కామ్ గా ఎందుకుంటున్నారని? ఇదేదో లోపాయికారీ ఒప్పందంలా తమకు అనిపిస్తుందని కొందరు టీడీపీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. అదే నిజమయితే కూటమికి భవిష్యత్ లో ఇబ్బందులు ఎదురు కాక తప్పదన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. ఎన్నికలకు ముందు విమర్శలుచేసిన వారు ఇప్పుడు చేయకపోవడాన్ని చాలా మంది సోషల్ మీడియా హ్యాండిల్స్ లో గుర్తు చేస్తున్నారు.

# చంద్రబాబు... తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం

- మొదటి పేజి తరువాయి

**చంద్రబాబు పనితీరు అద్భుతం**

ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్ మాట్లాడుతూ, "సృజనాత్మకత, ఉత్పాదకత, వృత్తి నైపుణ్యం, సామర్థ్యం వంటి గుణాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్. రాష్ట్ర ప్రగతి కోసం ఆయనకున్న దార్శనికత మరెవరికీ లేదు. అందరికంటే ఒక అడుగు ముందుండి ఆలోచించడం ద్వారా ఆయన తన జీవసంబంధమైన వయసును కూడా రివర్స్ చేశారు" అని అన్నారు. విదేశీ పర్యటనలకు వెళ్లే పర్యాటకులు పారిస్, స్విట్జర్లాండ్ వంటి ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.

**ఏపీలో పతంజలి భారీ ప్రాజెక్టులు**

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని బాబా రామ్‌దేవ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లాలోని హార్సిలీ హిల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఒక వెల్‌నెస్ సెంటర్‌ను పతంజలి సంస్థ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా, కోనసీమలోని దిండి వంటి ప్రాంతాల్లో 'వెడ్డింగ్ క్రూయిజ్ బోట్' తరహా ప్రాజెక్టును చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు. భారతీయ సంప్రదాయ వివాహ వేడుకలను నిర్వహించేందుకు వీలుగా 'డెస్టినేషన్ వెడ్డింగ్' ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే, ఏపీ పర్యాటకానికి తాను ప్రచారకర్తగా వ్యవహరిస్తానని ఆయన ముందుకొచ్చారు. కార్యక్రమం అనంతరం, హరిద్వార్ నుంచి తెచ్చిన పవిత్ర గంగాజలాన్ని చంద్రబాబుకు అందజేశారు.

**రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు**

ఈ కాన్‌క్లేవ్‌లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో కీలక ఒప్పందాలు జరిగాయి. మొత్తం 82 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 10,329 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థతో పలు కంపెనీలు సంతకాలు చేశాయి. అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు, బాబా రామ్‌దేవ్‌తో కలిసి పర్యాటక బ్రోచర్, కాఫీ టేబుల్ బుక్, పర్యాటక ఈవెంట్ల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు, హోటల్ గదుల తరహాలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన టూరిజం క్యారవాన్‌లను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక

- మొదటి పేజి తరువాయి

న్యాయస్థానానికి సమర్పించింది. దర్యాప్తులో వెలుగుచూసిన కీలక అంశాలతో కూడిన ఈ నివేదికను రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు అందజేసింది.

ఈ కేసు దర్యాప్తులో ఇప్పటివరకు సాధించిన పురోగతిని, నిందితులు వివిధ న్యాయస్థానాలలో దాఖలు చేసిన పిటిషన్ల వివరాలను సిట్ తన నివేదికలో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలుస్తోంది. కేసు విచారణ సజావుగా సాగకుండా నిందితులు సృష్టిస్తున్న అడ్డంకుల గురించి కూడా న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. దర్యాప్తు ప్రక్రియను అడ్డుకునేందుకు నిందితులు ప్రయత్నిస్తున్నారని సిట్ తన నివేదికలో పేర్కొన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

అంతేకాకుండా, ఈ కేసులో మరిన్ని తీవ్రమైన ఆరోపణలను కూడా సిట్ తన నివేదికలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. నిందితులు సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నారని సిట్ పేర్కొన్నట్లు సమాచారం. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన దర్యాప్తు బృందం, వాటిని నివేదికలో పొందుపరిచి సుప్రీంకోర్టుకు తెలియజేసింది. సిట్ నివేదికతో ఈ కేసు విచారణ మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# రేపు నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక

నిజామాబాద్ జిల్లా రైతులు ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈ కార్యాలయం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం కోసం ఆయన ఈ నెల 29వ తేదీన నిజామాబాద్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి బీజేపీ వర్గాలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి.కేంద్ర మంత్రి అమిత్ షా ఈ నెల 29న మధ్యాహ్నం 1 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఆయన నేరుగా నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. జిల్లా రైతుల చిరకాల డిమాండ్‌గా ఉన్న పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు.

# వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే

- మొదటి పేజి తరువాయి

జవాబుదారీతనం పెరుగుతుంది. డ్రోన్లను... సీసీ టీవీ కెమెరాలు అన్ని చోట్లా పెడుతున్నాం. రౌడీలు గొడవ చేస్తే... ఆధారాలతో వారి చొక్కా పట్టుకునే పరిస్థితి తెస్తాం. ఇష్టానుసారంగా గంజాయి అమ్ముతాం, సేవిస్తాం, పండిస్తాం అంటే కుదరదు... తాటతీస్తాం. ఆడబిడ్డలను గొడవ చేస్తాం... అత్యాచారాలను చేస్తాం అంటే కుదరదు. ఏఐ లేనప్పుడే కంట్రోల్ చేశాం... ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది... ఆధారాలు చాలా సులువుగా లభిస్తాయి. తప్పు చేస్తే... ప్రభుత్వం ఏం చేయాలో అది చేసి చూపిస్తాం. యువత టెక్నాలజీతో లబ్ధి పొందాలి. గతంలో ఐటీని ప్రమోట్ చేశాం. ఇప్పుడు క్వాంటం వ్యాలీ ద్వారా తెలుగు సత్తాను చాటబోతున్నాం. అమెరికాలో సిలికాన్ వ్యాలీ... ఇక్కడ క్వాంటం వ్యాలీ. వర్క్ లోకల్లీ...

థింక్ గ్లోబల్లీ... యాక్ట్ గ్లోబల్లీ అనే విధంగా ప్రస్తుతం ప్రపంచం రూపాంతరం చెందుతోంది" అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

# జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు.. పోలీసులకు హైకోర్టు ఆదేశం

- మొదటి పేజి తరువాయి

జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య మృతికి వైఎస్ జగనే కారణమంటూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు క్వాష్ పిటిషన్లు దాఖలు చేసినందున, వారిపై దూకుడుగా వ్యవహరించవద్దని పోలీసు శాఖకు న్యాయమూర్తి సూచించారు. ఈ కేసులో జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, వ్యక్తిగత సహాయకుడు నాగేశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిలను కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వారంతా కూడా తమపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరుగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లన్నింటిపై కలిపి న్యాయస్థానం విచారణ జరుపుతోంది.

కాగా, జగన్ ప్రచార వాహనం కింద పడటం వల్లే సింగయ్య మృతి చెందాడని చెప్పడానికి స్పష్టమైన వీడియో ఫుటేజ్ అందుబాటులో ఉందని గుంటూరు ఎస్పీ సతీశ్ కుమార్ గతంలో వెల్లడించారు. సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్, డ్రోన్ దృశ్యాలు, స్థానికులు తీసిన వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జగన్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

# ఏపీఎన్ఆర్‌టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వేమూరు రవికుమార్

- మొదటి పేజి తరువాయి

మధ్య ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు వాళ్లు ఎక్కడున్నా నెంబర్ వన్ గా ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ల లక్ష్యాలకు అనుగుణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రుల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ఎన్నారైలను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేయడమే తమ ప్రధాన లక్ష్యమని రవికుమార్ తెలిపారు. కేవలం ఉద్యోగులుగానే ఉన్న ప్రవాసులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళతామన్నారు. విదేశాల్లో చదువుకుంటున్న తెలుగు విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో శిక్షణా కార్యక్రమాలు చేపడతామని వివరించారు. వివిధ దేశాల్లోని ప్రభుత్వ కో-ఆర్డినేటర్లతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

అమరావతిలో రూ.950 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఎన్నారై ఐకానిక్ టవర్ నిర్మాణాన్ని రాబోయే రెండేళ్లలో పూర్తి చేస్తామని వేమూరు రవికుమార్ హామీ ఇచ్చారు. ప్రవాసాంధ్రులకు భరోసా కల్పించేందుకు ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాలను అందుబాటులోకి తెస్తామని, దీనికి ఏపీఎన్ఆర్‌టీ ఒక వారధిగా పనిచేస్తుందని అన్నారు. విదేశాల్లో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించేందుకు శ్రీవారి కల్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నారైల పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీఎన్ఆర్‌టీ కీలక వేదికగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమానికి హాజరైన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నారై వ్యవహారాలపై మంచి పట్టున్న రవికుమార్ నియామకం శుభపరిణామమని, ఆయనకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యేలు ఆనందబాబు, ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు బుచ్చిరామ్ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, ఏపీఎస్ఎస్‌డీసీ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, ఏపీ లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, ఏపీ ఎడ్యుకేషన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, ఏపీఎస్ఎస్‌డీసీ ఎండీ గణేశ్ కుమార్, ఏపీఎన్ఆర్టీ సొసైటీ సీఈవో హేమలత రాణి, ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్లు శేషుబాబు కానూరి, శాంతి,

ఎన్నారై టీడీపీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రాధాకృష్ణ రవి, ఎన్నారై టీడీపీ కువైట్ విభాగం అధ్యక్షుడు నాగేంద్ర బాబు అక్కిలి, ఎన్నారై మురళీ రాపాకతో పాటు పలువురు ఎన్నారైలు, నాయకులు పాల్గొన్నారు.

# ఊహించని విధంగా గుడివాడలో ప్రత్యక్షమైన కొడాలి నాని

- మొదటి పేజి తరువాయి

దాడి జరిగిన ఘటనకు సంబంధించి కొడాలి నానిపై కేసు నమోదైంది. ఈ కేసులో అరెస్టు నుంచి తప్పించుకునేందుకు ఆయన ముందుగా ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, గుడివాడలోని కింది కోర్టులోనే బెయిల్ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సూచనల మేరకు, కొడాలి నాని ఈరోజు గుడివాడ కోర్టుకు హాజరై బెయిల్‌కు అవసరమైన పూచీకత్తు పత్రాలను సమర్పించారు. ఇదే కేసుకు సంబంధించి ఇప్పటికే ఆయన అనుచరులు 16 మందికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. అయితే, పోలీసుల విచారణ సమయంలో కొందరు అనుచరులు కొడాలి నాని ఆదేశాల మేరకే తాము దాడికి పాల్పడినట్లు అంగీకరించారని సమాచారం.ఎన్నికల ఫలితాల తర్వాత దాదాపు ఏడాది పాటు నియోజకవర్గానికి దూరంగా ఉన్న కొడాలి నాని, ఇప్పుడు కోర్టు వ్యవహారంలో గుడివాడకు రావడంతో స్థానిక రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ఆయన రాక గురించి తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు, అభిమానులు కోర్టు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో అక్కడ కొంత సందడి వాతావరణం నెలకొంది.

# ఏపీ విద్యాశాఖ కమిషనర్ పై హైకోర్టు ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

ఈ కేసులో భాగంగా కమిషనర్ విజయరామరాజు వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరు కావాలని శుక్రవారం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల్లో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ నిలిచిపోయింది. ఈ నియామకాలు చేపట్టేందుకు వీలుగా తగిన మార్గదర్శకాలతో గతంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ, విద్యాశాఖ అధికారులు ఆ ఉత్తర్వులను అమలు చేయలేదు. దీంతో సంబంధిత పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ వైఖరిని సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించాయి.

విద్యాశాఖ అధికారులు కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగానే అమలు చేయడం లేదని, ఇది కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, విద్యాశాఖ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాల అమలులో జాప్యానికి గల కారణాలను వివరించాలని కమిషనర్‌ను ఆదేశించింది.

ఈ నేపథ్యంలో, జులై 11వ తేదీన వ్యక్తిగతంగా కోర్టు విచారణకు హాజరు కావాలని కమిషనర్ విజయరామరాజుకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

# లెబనాన్ లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు

- మొదటి పేజి తరువాయి

తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

లెబనాన్‌లోని పర్వత ప్రాంతాలలో ఉన్న హెజ్‌బొల్లా భూగర్భ స్థావరాలే లక్ష్యంగా తమ వైమానిక దళం ఈ దాడులు జరిపిందని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో హెజ్‌బొల్లాకు చెందిన కీలక ఆయుధాగారాలను ధ్వంసం చేశామని వారు వెల్లడించారు. గతేడాది నవంబర్‌లో అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి, హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా దాడులు చేయడంతోనే ఈ ప్రతిదాడులకు దిగినట్లు ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.

**భారీ నష్టం.. శిథిలాల కింద ప్రజలు**

ఇజ్రాయెల్ ప్రయోగించిన బంకర్ బస్టర్ బాంబుల ధాటికి అనేక భవనాలు దెబ్బతిన్నాయని, ఈ ఘటనలో పలువురు పాలస్తీనియన్లు గాయపడ్డారని లెబనాన్ వార్తా సంస్థలు నివేదించాయి. బాంబుల తీవ్రతకు కూలిన భవనాల శిథిలాల కింద మరికొందరు చిక్కుకుపోయారని, వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అక్కడి అధికారులు తెలిపారు.

# ఇరాన్ పై దాడులను హిరోషిమా అణు దాడులతో పోల్చిన ట్రంప్... జపాన్ తీవ్ర ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

**అసలేం జరిగింది?**

ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ, ఇరాన్‌పై జరిపిన దాడుల గురించి ప్రస్తావించారు. అమెరికా నిఘా వర్గాలు అంచనా వేసినట్లుగా ఇరాన్ అణు కార్యక్రమం కేవలం కొన్ని నెలలు మాత్రమే వెనక్కి వెళ్లలేదని, దశాబ్దాల పాటు కోలుకోలేనంతగా దెబ్బతీశామని ఆయన వాదించారు. ఈ క్రమంలో, "ఆ దాడితో యుద్ధం ముగిసింది. నేను హిరోషిమా, నాగసాకి ఉదాహరణలు వాడాలనుకోవడం లేదు, కానీ ఇరాన్ పై దాడి కూడా దాదాపు అలాంటిదే" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

**భగ్గుమన్న జపాన్**

ట్రంప్ చేసిన ఈ పోలికపై జపాన్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రపంచంలో అణుదాడికి గురైన ఏకైక దేశంగా జపాన్ ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించింది. 1945 ఆగస్టులో జరిగిన ఈ దాడుల్లో సుమారు 1,40,000 మంది ప్రాణాలు కోల్పోగా, లక్షలాది మంది ఇప్పటికీ ఆనాటి గాయాల తాలూకు ఆరోగ్య సమస్యలతో జీవిస్తున్నారు.

ఈ వ్యాఖ్యలపై నాగసాకి నగర మేయర్ షిరో సుజుకి స్పందిస్తూ, "ట్రంప్ వ్యాఖ్యలు అణుబాంబు దాడిని సమర్థించేలా ఉన్నాయి. బాంబు దాడికి గురైన నగరం తరఫున ఇది మాకు చాలా విచారకరం" అని అన్నారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, అణుబాధితుల హక్కుల సంస్థ 'నిహోన్ హిడాంక్యో' సహ-అధ్యక్షుడు మిమాకి తోషియుకి కూడా ట్రంప్ మాటలను తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు అంగీకారయోగ్యం కాదని ఆయన పేర్కొన్నారు. ఇదే సంస్థకు చెందిన మరో బాధితురాలు టెరుకో యోకోయామా మాట్లాడుతూ, నాకు తీవ్రమైన ఆగ్రహం కలుగుతోంది అని వ్యాఖ్యానించారు.

**నిరసనలు, తీర్మానాలు**

ట్రంప్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు హిరోషిమాలో బాధితులు, పౌరులు నిరసన ప్రదర్శన చేపట్టారు. మరోవైపు, హిరోషిమా చట్టసభ సభ్యులు అణ్వాయుధాల వినియోగాన్ని సమర్థించే ఎలాంటి ప్రకటననైనా తిరస్కరిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అన్ని సాయుధ ఘర్షణలను శాంతియుతంగానే పరిష్కరించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

ఈ విషయంపై జపాన్ ప్రభుత్వం అధికారికంగా ఫిర్యాదు చేస్తుందా అని ప్రశ్నించగా, జపాన్ చీఫ్ క్యాబినెట్ సెక్రటరీ హయాషి యోషిమాస స్పందిస్తూ.. "అణుబాంబుల విషయంలో మా వైఖరిని వాషింగ్టన్‌కు పదేపదే స్పష్టం చేశాం" అని తెలిపారు. ట్రంప్ వ్యాఖ్యలు అమెరికా-జపాన్ సంబంధాలలో ఉన్న సున్నితమైన చారిత్రక అంశాన్ని మరోసారి చర్చకు తీసుకువచ్చాయి.

## వెస్టిండీస్‌కు మూడు సార్లు అన్యాయం.. ఆస్ట్రేలియాకు
# అనుకూలంగా థర్డ్ అంపైర్ నిర్ణయాలు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో ఆతిథ్య వెస్టిండీస్ గట్టి పోటీనిస్తుంది. పటిష్టమైన కంగారూల జట్టును ఓడించినంత పని చేస్తోంది. బ్యాటింగ్ లో విఫలమైనా.. బ్యాటర్లు అద్భుతంగా రాణించడంతో తొలి టెస్టులో ఆస్టేలియాను కంగారు పెడుతుంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ లో 4 వికెట్ల నష్టానికి 92 పరుగులు చేసింది. క్రీజ్ లో వెబ్ స్టర్ (19), ట్రావిస్ హెడ్ (13) ఉన్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ లో 82 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ లో వెస్టిండీస్ కు థర్డ్ అంపైర్ ఇస్తున్న నిర్ణయాలు వివాదాస్పదంగా మారుతున్నాయి.


**క్యారీ కింద పెట్టినా ఔట్:**
వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో షాయ్ హోప్ ఔట్ ఆశ్చర్యకరంగా అనిపిస్తుంది. బ్యూ వెబ్‌స్టర్ వేసిన బంతిని ఆడే క్రమంలో హోప్ బ్యాట్ ఇన్‌సైడ్ ఎడ్జ్‌లో తగిలి బంతి వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ ఎడమ వైపుకు వెళ్లింది. కష్ట తరమైన ఈ క్యాచ్ ను ఆసీస్ వికెట్ కీపర్ డైవ్ చేసి ఒంటి చేత్తో అందుకున్నాడు. అయితే బంతి గ్లోవ్ లో పడకుండా అంతకంటే ముందు నేలను తాకినట్లు రీప్లేలో అనిపించింది. అయితే థర్డ్ అంపైర్ మాత్రం ఔటిచ్చాడు.

**అల్ట్రాఎడ్జ్ అయినా ఎల్బీడబ్ల్యూగా అవుట్:**
వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ చేజ్ తొలి ఇన్నింగ్స్‌లో ఎల్బీడబ్ల్యూగా ఔట్ కావడం తీవ్ర విమర్శలకు గురి చేస్తుంది. ఆసీస్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ వేసిన 50వ ఓవర్లో చేజ్ బంతిని డిఫెన్స్ ఆడాడు. అయితే బంతి ప్యాడ్లను తాకడంతో ఆసీస్ ఆటగాళ్లు అప్పీల్ చేశారు. రీప్లేలో బాల్ బ్యాట్ కు తగిలినట్టు అల్ట్రాఎడ్జ్ లో చూపించింది. అయితే థర్డ్ అంపైర్ బ్యాట్, బంతి మధ్య గ్యాప్ ఉందని భావించి ఎల్బీడబ్ల్యూ అంటూ ఔటిచ్చాడు.

**హెడ్ క్యాచ్ వివాదాస్పదం:**
ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తుండగా మరొక నిర్ణయం షాకింగ్ గా అనిపించింది. షమర్ జోసెఫ్ వేసిన బంతిని హెడ్ షాట్ ఆడదామని చూస్తే ఎడ్జ్ తీసుకొని వికెట్ కీపర్ హోప్ చేతుల్లోకి వెళ్ళింది. క్లీన్ క్యాచ్ అవునో కాదో అనే అనుమానంలో ఆన్ ఫీల్డ్ అంపైర్ నిర్ణయాన్ని థర్డ్ అంపైర్ కు వదిలేశాడు. థర్డ్ అంపైర్ బాల్ చేతుల్లో పడిందో లేదో అని ఖచ్చితంగా చెప్పలేకపోయాడు. ఖచ్చితమైన ఆధారాలు లేవని నాటౌట్ గా ప్రకటించాడు. ఈ మూడు నిర్ణయాలు వెస్టిండీస్ కు ప్రతికూలంగా మారాయి. ఒకవేళ వెస్టిండీస్ ఈ టెస్టులో ఓడిపోతే అంపైర్ నిర్ణయాలే అని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.

ఈ మ్యాచ్ విష యానికి వస్తే 4 వికెట్ల నష్టానికి 57 పరుగులతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ 190 పరుగులకు ఆలౌటైంది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో 180 పరుగులకు ఆలౌట్ కావడంతో వెస్టిండీస్ కు తొలి ఇన్నింగ్స్ లో 10 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. రెండో రోజు హోప్ (48) రాణించగా కెప్టెన్ ఛేజ్ 44 పరుగులు చేసి పర్వాలేదనిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్టార్క్ మూడు వికెట్లుయి తీసుకున్నాడు. హేజల్ వుడ్, కమ్మిన్స్, వెబ్ స్టర్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. లియోన్ కు ఒక వికెట్ దక్కింది.

# ఇండియాలో కోహ్లీనే టాప్.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక్క పోస్ట్‌తో రూ.12 కోట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆటలోనే కాదు.. ఆర్జనలోనూ టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దుమ్మురేపుతున్నాడు. ఫోర్బ్స్ రిచ్చెస్ట్ అథ్లెట్ల జాబితాలో చోటు సంపాదించిన విరాట్.. మరో ఘనతను కూడా సాధించాడు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా భారీ మొత్తం సంపాదిస్తూ దూసుకెళ్తున్నాడు. ప్రపంచ వ్యాప్తంగా 274 మిలియన్ల ఫాలోవర్స్ కలిగివున్న కోహ్లీ.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక్కో పోస్టుకు రూ.12 కోట్లు ఆర్జిస్తున్నాడు. ప్రపంచవ్యాప్తంగా ఇన్‌స్టా సంపాదనలో విరాట్ కోహ్లీ 14 స్థానంలో ఉండగా.. ఇండియా తరపున అగ్రస్థానంలో ఉన్నాడు.
ఇన్‌స్టా సంపాదనలో ఫుట్‌బాల్ దిగ్గజాలు క్రిస్టియానో రొనాల్డో (658 మిలియన్), మెస్సి (505 మిలియన్) మాత్రమే కోహ్లీ కంటే ముందున్నారు. రొనాల్డో ఒక్కో పోస్టుకు రూ.27 కోట్లు వసూలు చేస్తుండగా.. మెస్సి రూ.22 కోట్లు వసూలు చేస్తున్నారు. కాగా, కోహ్లీ నికర విలువ రూ.1000 కోట్లకు పైనే ఉన్నట్టు సమాచారం. ఇంస్టాగ్రామ్ సంపాదనలో కోహ్లీ మాత్రమే ఇండియా నుంచి టాప్-20 లో ఉన్నాడు.

**రూ.80 కోట్ల విలువైన ఇల్లు**
కోహ్లీ ప్రాపర్టీస్ విలువు రూ.1050 కోట్లుగా ఉన్నట్టు సమాచారం. ముంబైలో రూ.34 కోట్లు విలువ చేసే ఇల్లు, గుర్గామ్‌లో రూ.80 కోట్ల విలువైన మరో ఇల్లు ఉన్నట్లు తెలిపింది. ఇక రన్ మెషిన్ వద్ద ఉన్న కార్ల విలువ రూ.30 కోట్ల పైమాటే. ఆడి, రేంజ్ రోవర్, ఫార్చ్యూనర్, బెంట్లీ వంటి లగ్జరీ కార్లున్నాయి.

**బీసీసీఐ నుంచి ఏడాదికి రూ.7 కోట్ల**
కోహ్లీకి క్రికెట్ పరంగా బీసీసీఐ నుంచి ఏడాదికి రూ.7 కోట్ల వార్షిక వేతనం అందుతోంది. దీనికి అదనంగా మ్యాచ్ ఫీజుల రూపంలో ఒక్కో టెస్ట్ మ్యాచ్‌కు రూ.15 లక్షలు, వన్డేకు రూ.6 లక్షలు, టీ20కి రూ.3 లక్షలు తీసుకున్నాడు. ప్రస్తుతం కోహ్లీ వన్డే క్రికెట్ లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఇవి కాకుండా ఐపీఎల్‌లో ఆర్సీబీ తరుపున ఆడుతున్నందకు రూ.21 కోట్ల వేతనం తీసుకుంటున్నాడు.

**వ్యాపార ప్రకటనల ద్వారా రోజు రూ.7 నుంచి 10 కోట్లు**
కోహ్లీ వ్యాపార ప్రకటనల ద్వారాఎక్కువ మొత్తం ఆర్జిస్తున్నాడు. రోజుకు రూ.7 నుంచి 10 కోట్లు వసూలు చేస్తున్నాడు. వివో, మింత్రా, గ్రేట్ లర్నింగ్, నాయిస్, వ్రాగన్, బ్లూస్టార్, టూయమ్మీ, ఓలిని, లక్సర్, హెచ్ఎస్‌బీసీ, ఊబర్, టూత్సీ, స్టార్ స్పోర్ట్స్, అమెరికన్ టూరిస్టర్, ఎమ్ఆర్ఎఫ్, సింథాల్ సంస్థలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నాడు.

**పెట్టుబడులు..**
కోహ్లీకి సొంతంగా రెండు రెస్టారెంట్స్ ఉన్నాయి. ఇవి కాకుండా ఫుట్‌బాల్ క్లబ్, టెన్నిస్ టీమ్, ప్రో రెజ్లింగ్ లీగ్‌ల్లో కూడా భాగస్వామిగా ఉన్నాడు. ఎమ్‌పీఎల్, డిజిట్, కాన్వో, యూనివర్సల్ స్పోర్ట్స్‌బిజ్, బ్లూట్రైబ్ వంటి కంపెనీల్లో కోహ్లీ పెట్టుబడులు పెట్టాడు. కోహ్లీ తన సతీమణి అనుష్క శర్మతో కలిసి SeVVA'అనే ఎన్‌జీవోను కూడా నడిపిస్తున్నాడు. విరాట్ కోహ్లీ ఫౌండేషన్ పేరిట పేద విద్యార్థులు, క్రికెటర్లకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నాడు.

# టీమిండియాలో నో ఛాన్స్.. రిటైర్మెంట్‌పై స్పందించిన పుజారా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో జరుగుతున్న ప్రతిష్టాత్మక టెస్ట్ సిరీస్ కు భారత క్రికెట్ జట్టులో టీమిండియా వెటరన్ బ్యాటర్ చటేశ్వర్ పుజారాకు స్థానం దక్కించుకోలేకపోయాడు. 2023 దక్షిణాఫ్రికా టూర్ లో భాగంగా ఈ సీనియర్ ప్లేయర్ ను సెలక్టర్లు తప్పించిన సంగతి తెలిసిందే. 2020 నుండి పుజారా ఫామ్ దిగజారుతూ వస్తుంది. గత నాలుగేళ్లలో పుజారా భారత్ తరపున 28 టెస్టు మ్యాచ్ లాడితే యావరేజ్ 30 కంటే తక్కువగానే ఉంది. కేవలం ఒకసారి మాత్రమే మూడంకెల స్కోర్ ను చేరుకోగలిగాడు. నిలకడగా రాణించలేకపోవడం పుజారాకు మైనస్ గా మారింది.దేశవాళీ క్రికెట్ లో బాగా రాణిస్తూ తనను తాను నిరూపించుకున్న పుజారా.. ఇంగ్లాండ్ సిరీస్ లో అవకాశం వస్తుందని భావించినా అది జరగలేదు. 100 టెస్టులు ఆడినా పుజారా అనుభవాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇకపై టీమిండియాలో పుజారా చోటు దక్కించుకోవడం కష్టంగానే కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో పుజారా తన రిటైర్మెంట్ పై స్పందించాడు. " క్రికెట్ కు నేను రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచనలో లేను. నేను ఇంకా పూర్తి చేయాల్సిన పని ఉందని అనుకుంటున్నాను. నేను నా క్రికెట్‌ను ఆస్వాదిస్తున్నాను. నేను నా ఆటను కొనసాగిస్తాను. రిటైర్మెంట్ గురించి తరువాత ఆలోచిస్తాను. నాకు వర్తమానంలో జీవించడం ఇష్టం". అని పుజారా అన్నాడు.పుజారాకు ఇకపై టీమిండియాలో కనిపించడం దాదాపు అసాధ్యంగానే కనిపిస్తుంది. దశాబ్దకాలంగా భారత టెస్ట్ జట్టులో కీలక పాత్ర పోషించిన అతను ద్రవిడ్ వారసుడిగా పేరు తెచ్చుకున్నారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వంటి దేశాలలో భారత్ సాధించిన విజయాల్లో పుజారా కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. మూడో స్థానంలో పుజారా అడ్డుగోడలా నిలబడుతూ నిలకడగా రాణించాడు. బాగా ఆడుతూ టెస్టుల్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. ఇప్పటివరకు టీమిండియా తరపున 103 టెస్ట్‌ల్లో 43.60 సగటుతో 7195 పరుగులు చేశాడు. వీటిలో 19 సెంచరీలు.. 35 అర్ధ సెంచరీలు ఉన్నాయి. సౌరాష్ట్ర తరపున ఆడిన తర్వాత దేశీయ క్రికెట్‌లో ఆడుతున్నాడు .

# 'బలగం' బ్లాక్ బస్టర్ కానీ.. తనకేమైంది?

టాలీవుడ్‌లో ఎప్పటికప్పుడు సమీకరణాలు మారిపోతున్నాయి. ప్రేక్షకులు ఓటీటీల ప్రభావంతో థియేటర్లకు రావడానికి పెద్దగా ఆసక్తిని చూపించడం లేదు. దీంతో స్టార్‌లని పక్కన పెడితే మిగతా ఆర్టిస్ట్‌లు, హీరోయిన్‌ల పరిస్థితి కొంత గందరగోళంగా తయారయింది. ఎవరు ఎప్పుడు ఏ సినిమాతో, ఏ సిరీస్‌లో ప్రేక్షకుల ముందుకొస్తారో.. అవకాశాలు లేక ఎప్పుడు కనుమరుగువుతారో తెలియడం లేదు. ఇప్పుడు ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటోంది కావ్య కల్యాణ్ రామ్.

చైల్డ్ ఆర్టిస్ట్‌గా పదకొండు సినిమాల్లో నటించిన ట్రాక్ రికార్డ్ తన సొంతం. - గంగోత్రి - లో వల్లంకి పిట్ట పాటతో అందరినీ ఆకట్టుకుని పాపులర్ అయిన కావ్య కల్యాణ్ రామ్ హారర్ థ్రిల్లర్ మూవీ %-% మసూద%-%తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తిరువీర్, సంగీత, బాంధవీ శ్రీధర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించిన హీరోయిన్‌గా తొలి ప్రయత్నంలోనే సక్సెస్‌ని అందించింది. దీని తరువాత కమెడియన్ వేణు దర్శకత్వంలో దిల్ రాజు ఫ్యామిలీ వారసులు హర్షిత్‌రెడ్డి, హర్షితా రెడ్డి నిర్మించిన %-%బలగం%-%లో నటించింది. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీ ఏ స్థాయిలో సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. మళ్లీ పల్లెల్లోని జనం భారీ సంఖ్యలో థియేటర్లకు పరుగులు తీసేలా చేసి అలనాటి రోజుల్ని గుర్తు చేసింది. పల్లె పల్లెన, సిటీల్లోనూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారి దర్శకుడు వేణు, చిత్ర బృందంపై ప్రశంసల వర్షం కురిపించింది. చిన్న బడ్జెట్‌తో మనసుకు హత్తుకునే భావోద్వేగాల సమాహారంగా తెరకెక్కిన ఈ సినిమా నటుడిగా ప్రియదర్శికి, హీరోయిన్‌గా కావ్య కళ్యాణ్‌రామ్‌కు మంచి పేరు తెచ్చి పెట్టింది.ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ తరువాత ప్రియదర్శి హీరోగా బిజీ అయిపోయాడు. వరుసగా సినిమాలు చేస్తున్నాడు. తనని దృష్టిలో పెట్టుకుని దర్శకులు కథలు రాస్తూ సరికొత్త కథలని తెరపైకి తీసుకొస్తున్నారు. అయితే 'బలగం'లో హీరోయిన్‌గా నటించిన కావ్య కల్యాణ్ రామ్ కెరీర్ మాత్రం ఇందుకు భిన్నంగా సాగుతోంది. ఈ మూవీ తరువాత కావ్య 'ఉస్తాద్%-%తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. 2023లో విడుదలైన ఈ సినిమా డిజాస్టర్ అనిపించుకుంది. అక్కడి నుంచి ఇంత వరకు కావ్య కల్యాణ్‌రామ్ నుంచి మరో సినిమా రాలేదు. ఆమె సినిమా చేసి దాదాపు రెండేళ్లవుతోంది. తను కావాలనే గ్యాప్ తీసుకుందా? లేక ప్రస్తుత పరిస్థితుల కారణంగా తనకు అవకాశాలు రావడం లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



## చంద్రిక రవి గ్లామ్ తెరవెనుక క్షణం



## బ్లూ డ్రెస్‌లో దిశా పటానీ డ్రీమీ లుక్ హృదయాలను గెలుచుకుంది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com